## విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనమంతయు... | ఛీఫ్ ఎడిటర్ | 3 |
| క్రీస్తుయేసు సేవ- | బిషప్ గొంది థియోడర్ మార్కు,నంద్యాల | 4 |
| ప్రజాపతి బలియాగం | రెవ.జె.లాజరస్, జమ్మలమడుగు | 6 |
| దేవుడు చేసిన ఉపకారములు | రత్నకుమారి హానోకు, ఇబ్రహీంపట్నం | 8 |
| లారి యాక్సిడెంట్ ....... | సిస్టర్ .సువార్త కేరి, కావలి | 9 |
| చందాయే సారాంశం | డా॥ కె. దేవిడ్‌లివింగ్‌స్టన్, మార్కాపురం | 10 |
| ఫాదర్ హయ్యర్ | ప్రొ ॥ టి.యస్.వి. ప్రసాదరావు, గుంటూరు. | 12 |
| మే నెల ప్రశ్నలు | శ్రీ పంతగాని గ్రేషియస్, ఏలూరు | 15 |
| విశ్వాసంలో మరో మెట్టు | కొడవటికంటి | 16 |
| యేసయ్యే చూచుకొనును | కొడవటికంటి | 19 |
| యేసుక్రీస్తు-యోసేపుకు పోలికలు | శ్రీమతి ఎ.నిర్మల మాథ్యూస్,ఒంగోలు. | 20 |
| యేసు కథ | కొడవటికంటి | 21 |
| ఫ్లొరెన్స్ నైటెంగేల్ ...... | రెవ. కె.జె.డబ్ల్యు.జయకుమార్. నెల్లూరు | 22 |
| మార్గదర్శి | బ్రదర్. బి.యం.విజయం, బేస్తవారిపేట | 24 |
| ప్రయాణంలో ఓ మజిలి | రాజేంద్ర | 26 |
| నా భర్తను 3వ సారి బ్రతికించాడు.. | శ్రీమతి నిర్మల శాంతవర్ధన్, గుంటూరు | 27 |
| నన్ను తృణీకరించువారు | హన్నాకృప | 28 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 30 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు-523 001

9866716506


**సంవత్సర కానుక : రూ. 200/-**

**ప్రియపాఠకులారా మీరు పంపే కానుక 500/- మించినప్పుడే ఆన్‌లైన్‌లో వేయండి.**

# HANNA KRUPA®

## Christian Devotional Monthly Magazine


సంపుటి : 9 సంచిక : 11


ప్రభువగు యెహోవాయే నాకు బలము


Editor :

**Rev. Nathaniel R. Kodavatikanti,**
B.Th.,M.A.,M.Phil

Cell : 9908822365

Hon. Editor :

**Rev. K. Vijaya Chandra**

Pastor, Hannahkrupa Memorial Church

Bangalore

Hon. Advisor :

**Yadavalli Prasada Rao**

Pay & Accounts Officer, Warangal

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**

Superintendent, Sri Rajareddy Hospital

Pulivendula

**Bishop.Rev. Dr. M.S. Santhavardhan**

Director, Good News Messengers, Guntur

**Dr. Pikkili Hussenaiah**

Sri Parvathi Nursing Home, Besthavaripeta


ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **10957294362**

బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

అకౌంట్ హోల్డర్ : కె. సామ్యేల్ రాజేంద్ర, కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు సెల్ : 9866716506

సంపాదకీయం



# జీవనమంతయు...

ధనవంతుడు, అధికారి, యవ్వనస్తుడు – ఇంకా చెబితే దేవుని యందు భయభక్తులు గలిగి చిన్నతము నుండి మంచివాడిగా, దైవభక్తి కలిగినవానిగా పిలువబడినవాడిని యేసు చూచి అతని ప్రేమించి – నీవు వెళ్ళి నీకు కలిగిన వన్నియు అమ్మి బీదలకిమ్ము పరలోకమందు నీకు ధనము కలుగును అని అన్నాడు.

బీదలు చాల మంది నా చుట్టు ఉన్నారయ్యా వాళ్ళకు ఇవ్వటానికి నా దగ్గర డబ్బులు లేవు నీకు కలిగినవన్నీ అమ్మి డబ్బులు తీసికొనిరా! బీదలకిస్తామని అర్ధము కాదు.

బీదలను చూచి జాలిపడ్డట్లుగా – అనాథ పిల్లలను చూసి జాలిపడి వారిని తీసికొని వచ్చి ఇంట చేర్చుకొని వాళ్ళను చాకటానికి డబ్బులు అడుక్కొని వచ్చి కాని, ఉత్తరాలు వ్రాసి కాని సంపాదించనవి కాదు. కాని యేసుకు బీదలమీద ప్రేమ – అనే విషయం ఇక్కడ చెప్పబడుతుంది.

యేసుకు బీదలమీద ఉండే ప్రేమ విషయం చెప్పాలంటే యేసును ప్రేమించి – ఆయన చెప్పినట్లు చేస్తూ – ఆయన యందు నిజముగా విశ్వసించిన వారెవరు బీదలు కారు. నేను పేద సువార్తికుడినండి అని చెప్పే వారు సువార్తికులే కారు.

ఇక్కడ యేసు ఈ యవ్వనస్తుని చూచి ప్రేమించి ఇలా చెప్పుతున్నాడు. నన్ను చూసి – నిన్ను చూసి, ప్రేమించి ఇలా చెప్పుతున్నాడు. నీకు కలిగినవన్నీయు అమ్మి బీదలకివ్వు – బిల్డింగ్స్‌కి కాదు, చర్చి కట్టడాలకు కాదు, స్కూలు కట్టడాలకు కాదు, బీదలకు ఇవ్వు అన్నాడు. అప్పుడు నీకు దీవెనలు వస్తాయి – పరలోకము వస్తుంది. పరలోకములో నీకు మంచి బిల్డింగు ఇస్తాను అని కాదు. కాని పరలోకములో నీకు ధనము కలుగును అన్నాడు. ధనమంటే మనం చూస్తున్న డాలర్లు ఇక్కడ మనకు ఎలా పని చేస్తున్నాయో అదే విధముగా – ఇక్కడ మనం మనకు కలిగినవన్నీ అమ్మి బీదలకిచ్చి సంపాదించుకొనిన ధనము పరలోకము చేరి అక్కడ కూడా ఈలోకములాగనే మనకు పనిచేస్తుంది.

దైవ గ్రంధములో దేవుడు మానవులకు ఇచ్చిన ఆర్థిక – వాగ్దానాలన్ని ఈలోకములోనే మన యెడల నెరవేర్చుబడటానికే.

దేవుని దృష్టిలో – రెండు కాసుల విధవరాలు – అక్కడున్న ధనవంతులందరికంటే గొప్పది. ఆర్థిక స్థితిలో గొప్పది. ఈలోకములో బాగా డబ్బున్న వాడికి మనం – మనకు తెలియకుండానే మన హృదయంలో ఇచ్చే స్థానము దేవుడు తన హృదయంలో మనకు ఇస్తాడు. ఇదెంత ధన్యత..!

నా ప్రయాణాలలో – పరిచయాలలో, అంతస్తులలో, అపార్టుమెంటుల్లో నివశించే కడు బీదవారిని చూస్తుంటాను. నేను వారి దగ్గరనుండి బయలుదేరేటప్పుడు సార్ పత్రిక చందా పంపిస్తామండి – అన్నారే కాని పంపించలేదు. దేవుడు తన బిడ్డలు గొప్పవారుగా ఉండాలని కోరుకొంటున్నాడు. ఆ గొప్ప తనము ఇంకా పెరగాలని కూడ కోరుకుంటున్నాడు.

సేవ ప్రారంభములో నజరేతు మందిరములో యేసు చేసిన ప్రసంగము సారెపతులో ఉన్న – ఒక విధవరాలి – యొద్దకు ఏలియా పంపబడినాడు అన్నాడే కాని – బీధవిధవరాలు అని అనలేదు.

హృదయం విశాలపరచుకోవటం అంటే హృదయ పూర్వకముగా – దేవుని మీద ప్రేమ, విశ్వాసముతో విశాల పరచుకొంటే ఏలియా వంటి శక్తి గల సువార్తికునిగా భాద్యత నీకు ప్రభువు అప్పచెప్పుతాడు.

అప్పుడు మరణకరమైనదేదైనా – మన గృహములో ప్రవేశించినప్పటికి ప్రతి అపాయము నుండి మనం విముక్తులమవుతాము. ఏలియాక్కూ ఆశ్రయమిచ్చిన ఆమె, మరణించిన తన కుమారుని సజీవునిగా పొందింది.

**(సశేషం)**

సాక్ష్యము

# క్రీస్తు యేసు సేవలో నా అనుభవాలు 10

బిషప్. గొంది థియోడర్ మార్కు, నంద్యాల

అప్పుడు నేను ఇంగ్లీషులో మా రెండు బిల్లులు విషయం చెప్పాను. ఇక్కడ నమ్మలేని జరిగిన విషయం వ్రాస్తున్నాను. వ్రాసే నేనే నమ్మలేను, వారు నా చేతిలో నున్న రెండు బిల్లులు తీసుకొని మీరిక్కడ కూర్చుండి ఉండండని ఒక చోట కూర్చోబెట్టి అంతా 10 లేక15 నిమిషాల్లో రెండు బిల్లులు మొత్తం వాటిని సంబంధించిన కాగితాలు నా చేతిలో పెట్టారు. నేనెంతో కృతజ్ఞతతో ... సార్ థ్యాంక్యు వెరీమచ్ ఐయామ్ ఇన్‌డిడ్ గ్రేట్‌ఫుల్ అని చెప్పేలోపలనే వారు దట్ ఈజ్ ఆల్ రైట్ అని వెళ్ళారు. వారి వివరాలు తెలికొనేటందుకు కూడా నాకు వారు అవకాశంగాని, సమయంగాని ఇవ్వలేదు. ఎంతో సంతోషం తో మనసులోనే దేవునికి స్తోత్రాలు చెల్లించుచూ సాయం కాలం 5.30 గంటలకు మదనపల్లె చేరుకొని అదే కారులో మిస్ వన్‌డిర్ అర్‌డిర్‌తో కలసి మేము ఏర్పాటు చేసికొన్న ప్రకారం సాయంకాలం 6 గంటలకు చింతమాకుల పల్లెలో కృతజ్ఞతార్పణల పండుగ జరిపి రాత్రి 10 గంటలకు ఇల్లు చేరుకొంటిమి. దేవుడు నిజంగా ఆశ్చర్యకరుడు, ఆయనకే స్తోత్రం.

### 20. అయ్యా ఇది నాకు ఇయ్యగలరా?

1983వ సంవత్సరములో గవర్నమెంటు ఉద్యోగస్థులకు ప్రత్యేకంగా రెండు దినాలపాటు భక్తి కూటములు ఏర్పాటు చేయబడినవి. ఆ కూటములలో పాలుపొందుటకు నేను కూడా వెళ్ళాను. ఆరాధన సమయంలో పాస్టర్లు కొందరు క్యాసక్ అను తెల్లటి నిలువటంగీ ధరించుకొంటారు. ఒక పాస్టరుగారికి ఆ డ్రెస్ లేనందున నాయొద్ద అదనంగా ఉన్న డ్రెస్ వారు ధరించుకొనుటకు ఇచ్చియుంటిని. ఆరాధన అయిన తరువాత ఆయన అయ్యా ఈ డ్రెస్ నాకు ఇయ్యగలరా అని అన్నారు. ఏం పరవాలేదు మీరే ఉంచుకొండి అని సంతోషంగా చెప్పాను.

ఆ సాయంకాలము చాలాకాలంగా కాయలాగా ఉన్న ఒక వృద్ధ క్రైస్తవుని కుమారుదు ప్రార్థన చేయాలని వారి ఇంటికి పిలిపించుకొన్నారు. కుటుంబప్రార్థన ముగించిన తరువాత ఆ వృద్ధ క్రైస్తవుడు నాచేతిలో వందరూపాయలు నోటు ఇచ్చి ఇది మీరే దేనికైనా వాడు కొనండని చెప్పిరి. ఆ డబ్బుతో ఒక క్రొత్త డ్రెస్ కొనుటకు వీలయింది. అప్పుడు అనుకొన్నాను. యేసుప్రభువుల వారిమాటలు ఎంతో సత్యములు. ముమ్మాటికి సత్యము. ఇయ్యుడి అప్పుడు మీకు ఇయ్యబడును.

### 21. నేను మీతో కలిసి ప్రార్థించుటకు ఈ స్థలమునకు రాలేను. దయచేసి క్షమించండి.

కడప జిల్లాలో ప్రొద్దుటూరు వ్యాపారానికి ప్రాముఖ్యమైన పట్టణము. ముఖ్యంగా బంగారు అమ్మువారు కొనువారు బంగారు నగలు చేయువారు పలువురున్నారు. బట్టల వ్యాపారానికి ప్రసిద్ధిగాంచినది. దసరాపండుగ వేడుకలు ఉత్సవములు వైభవోపేతంగ జరిగే స్థలము. ఆ పట్టణమునకు ఒక వైపు పెన్నానది ప్రవహించుచున్నది. ఆ నది ఒడ్డున రామేశ్వరమని పిలువబడు ఒక పుణ్యక్షేత్ర మున్నది. ప్రతిసంవత్సరము పది దినాలపాటు తిరుణాళ్ళు జరుగుచుండును. చుట్టుపట్ల గ్రామస్తులు వేలకొలది ఆ తిరుణాళ్ళకు వస్తూవుంటారు. అచ్చటనే పురాతనకాలము నుండి క్రైస్తవసంఘం ఒకటి ఉన్నది. రాయలసీమ దయాసిస్‌లో ప్రొద్దుటూరు ఒక ముఖ్యమైన ప్రాంతము. అక్కడ డివిజనల్ చైర్మన్ ఉన్నారు. వారికి ఒక మంచి ఇల్లు, ఇంటి చుట్టు కాంపౌండు, అందులో ఒక బావి, పెద్ద వేపచెట్టు ఇవన్నియు ఉన్నవి. ఆ స్థలానికి 1965వ సంవత్సరమున బదిలీ చేశారు. ఆ సంఘస్తులు బ్యాండు మేళములతో ఆహ్వానించారు మేము చాలా సంతోషించినాము.

క్రొత్తగా గురువుగారు వచ్చారని ఆ సాయంకాలపు ఆరాధనకు సంఘస్థులందరు పిల్లలు, పెద్దలు, యవ్వనులు అంతా వచ్చారు. పెట్రోమెక్స్ లైట్ అద్దెకు తెచ్చారు.

హార్మోనియం తబల తాళములు మున్నగు వాయిద్యము లతో భజన కీర్తనలు పాడుచూ ఆలయమునకు రమ్మని నన్ను పిలిచారు – నేను వెళ్ళాను. ఆరాధన జరిపాను ఆరాధన అయిన తరువాత అందరిని కూర్చుండబెట్టి అయ్యలారా! అమ్మలారా! యౌవస్థులారా నేను ఇక మీదట ఈ ఆలయములో అడుగుపెట్టను. నన్ను పిలువవద్దు, పిలిచినా నేను రాను అన్నాను. కొంత సేపు అంతా నిమ్మళమైపోయారు. ఎవరూ మాటలాడలేదు. అప్పుడు సంఘపెద్దలలో ఒకరు లేచి బాబుగారు మీరు తండ్రుల వంటివారు. మీరు అట్లా చెప్పితే ఎట్లాగండి, మేమేమి పాపం చేశామండి అన్నారు. అప్పుడు నేను లేచి పెద్దయ్యా ఈ గుడిలోనికి వచ్చినప్పటి నుండి నేనెంత బాధపడుచున్నానో దేవునికే తెలుసు. దాదాపు నలభైసంవత్సరాలు ఆయా గ్రామాల్లో పట్టణాల్లో సేవ చేశాను గాని ఇటువంటి మందిరములో నేనెన్నడు దేవుని ఆరాధించలేదు. ఇటు చూడండి నాల్గు మొండి గోడలున్నవి, ఈ మట్టి గోడలు ఎండకు, వానకు తడిచి సగమే నిలిచియున్నవి. పైన కప్పులేదు. ఎక్కడయినా ఈలాంటి దౌర్భాగ్యపు స్థితిలో నున్న మందిరమును చూచారా? నాకు మంచి ఇల్లు కాంపౌండు యుండగా దేవుని మందిరము ఇంత అధ్వానంగా యుంటే నేనెట్లా రాగలను, అని విచారముతో, హృదయభారముతో అన్నాను. అంతేకాదు దేవుని మహిమ కొరకు ఒక చక్కటి మందిరము మనము కట్టుకొందాము. దేవుని మీద భారం వేసి ఈపని పూనుకొందాము. మీరు ముందు నడువండి నేను వెనకయుంటాను అని అన్నాను. లేదు బాబుగారు అట్లాకాదు పెద్దలు మీరు ముందుండండి మేము ఎంతయినా సాయం చేస్తామన్నారు. అట్లా కాదు సంఘపెద్దలు యౌవ్వనులు ముందుకు సాగండి నేను మీ వెంటనే యుంటానన్నాను. సరే బాబు అట్లాగే చేస్తామన్నారు.

మందిరము కట్టుటకు ద్రవ్యము కావాలి, ఏం చేయాలి అన్నారు. ఈ పట్టణంలో చాలామంది క్రైస్తవ ఉద్యోగస్థులున్నారు. వారు చందాలు వేయుటకు ఇష్టంగా యున్నారు అని అన్నారు. అట్లు కాదు ముందు మన శక్తి కొలది మనము చందా వేసికొనిన తరువాత ఇతరులను అడుగ వచ్చునన్నాను. అందరు ఒప్పుకొని కుటుంబానికి రూ 10/–ల చొప్పున చందా వేసికొన్నారు. ఎక్కువ ఇవ్వగలిగినవారు సంతోషంగా ఇచ్చిరి. అంతే కాదు గుడి పునాదులు వారే త్రవ్వినారు. ఇంతలో మునిసిపల్ ఎన్నికలు వచ్చాయి. ప్రజాసేవకుడును అందరిచేత మంచివాడని పేరుపొందిన ఒక వ్యక్తి, ధనవంతుడు కాదు ఆయన మా ఏరియా తరుపున పోటీచేస్తూయుండినారు. ఆయన నాకు పరిచితులు కారు. ఒకనాటి సాయంకాలమున ఆయనకు మద్దతు ఇచ్చే కొందరు పెద్దలు నా దగ్గరకు వచ్చి అయ్యా మీ సంఘస్తుల ఓట్లు నాకు వేయించండి నేను నా శక్తి కొలది కట్టబోయే మీ ఆలయముకు సహాయము చేస్తానన్నారు. ఓటు వ్యక్తిగత విషయము ఇందులో నేను జోక్యము కలిగించుకోలేనన్నాను. మీ వారందరు ఒప్పుకొన్నారు. మీ మాట మీద ఆధారపడియున్నారండి అని అన్నారు. సభికులనందరిని పిలిపించాను. సుమారు 200 మందికి ఓటు హక్కు ఉంది. అందరూ అయ్యా! ఈయన మంచివారు బీదవాడు అందరికి సహాయాలు చేస్తారు. వీరు యోగ్యులు వీరికే మేమందరము ఓటు వేస్తామన్నారు. ఎన్నికకు పోటిచేసేవారు అయ్యా సంతోషంగా రూ 2000/–లు గుడికి విరాళంగ ఇయ్యగలనని చెప్పిరి. అందరు ఒప్పుకొన్నారు గాని మరుసటి సాయంకాలము ఆయనకు పోటి చేసే వ్యక్తి రూ 4000/–లు తెచ్చి అయ్యా! ఆలయం కోసము మా పార్టీ వ్యక్తిని మీరు ఓటు వేయించండి మీ గుడికి ఎంతో సాయం ఉంటుందన్నారు. అయ్యా! మాట ఇచ్చినాము పదివేలు ఇచ్చిన మేము తప్పము అన్నాము. మా సంఘములో వారి బంధువులున్నారు వారిని చీలదీయుటకు ప్రయత్నించేసిరి గాని అందరు ఐక్యంగా యుండినారు. ఎన్నిక దినం సమీపించింది. కొందరు నా దగ్గరకు వచ్చి అయ్యా! వద్దన్న బలవంతంగా పదిరూపాయల నోట్లు పెట్టుతున్నారు. ఏం చేయమంటారు. పండ్లు రాలి క్రింద పడుతూయున్నవి. ఏరుకొని తింటున్నాము గాని ఓటు మనకే అంటూ ఉండిరి. ఎన్నిక దినం రాగానే సంఘస్తులందరూ వరుసగా వెళ్ళి ఓటు వేసినారు.

**(సశేషం)**

# ప్రజాపతి బలియాగం



రెవ. జె. లాజరస్ , జమ్మలమడుగు

అంతట వాడు – ప్రభువా నేను విశ్వసించు చున్నానని చెప్పి ఆయనకు మ్రొక్కెను. అప్పుడు యేసు చూడని వారు చూడవలెను, చూచువారు గ్రుడ్డివారు కావలెను అను తీర్పు నిమిత్తము నేను ఈ లోకమునకు వచ్చితినని చెప్పెను. **(యోహాను 9:1)** చేయుటకు నీ చేతికివచ్చిన ఏ పనినైనను నీ శక్తి లోపము లేకుండా చేయుము. నీవు పోవు పాతాళమునందు పనియైనను, ఉపాయమైనను, తెలివియైనను, జ్ఞానమైనను లేదు. అనగా మనుష్యుడు బ్రతికియున్న కాలములోనే దేవుడు తనకిచ్చిన పనులు నమ్మకముతో చేయవలసియున్నది. చనిపోయిన పిదప మనుష్యునికి పనిలేదు. **(ప్రసంగి 9:10)** ఎందుకనగా తాను జరిగించిన క్రియలచొప్పున, అవి మంచివైననూ సరే, చెడ్డవైనను సరే దేహముతో జరిగించిన వాటి ఫలమును ప్రతివాడును పొందునట్లు మనమందరమును క్రీస్తు న్యాయ పీఠము ఎదుట ప్రత్యక్షము కావలయును. **(11 కొరిం 5:10.)**

**మరియొక గ్రుడ్డి వానికి చూపునిచ్చుట :-**

అంతలో వారు బేత్సయిదాకు వచ్చిరి. అప్పుడు అక్కడివారు ఆయన యొద్దకు ఒక గ్రుడ్డివాని తోడుకొని వచ్చి వాని ముట్టవలెనని ఆయనను వేడుకొనిరి. ఆయన ఆ గ్రుడ్డివాని చేయి పట్టుకొని ఊరి వెలుపలికి తోడుకొని పోయి వాని కన్నులమీద ఉమ్మివేసి వానిమీద చేతులుంచి నీకేమైనను కనబడుచున్నదా? అని వానినడుగగా వాడు కన్నులెత్తి మనుష్యులు నాకు కనబడుచున్నారు. వారు చెట్లవలె నుండి నడుచున్నట్లుగా నాకు కనబడుచున్నారనెను. అంతట ఆయన మరలా తన చేతులు వాని కన్నులమీద నుంచగా వాడు తేరిచూచి కుదుర్చబడి సమస్తమును తేటగా చూడసాగెను. అప్పుడు యేసు – నీవు ఊరిలోనికి వెళ్ళవద్దని చెప్పి వాని ఇంటికి వానిని పంపివేసెను **(మార్కు 8:22-26)** మనుష్యులకు బాహ్య కన్నులున్నవి కాని ఆత్మీయ నేత్రములు చాలా అవసరమైయున్నవి. **(ఆది 2:7)**

**చెవుడు, నత్తి కలవానిని బాగుపరచుట :-**

కొందరు చెవుడు, నత్తి గలవానిని ఒకని ఆయన వద్దకు తోడుకొని వచ్చి వాని మీద చెయ్యియుంచుమని ఆయనను వేడుకొనిరి. సమూహములో నుండి ఆయన వానిని ఏకాంతమునకు తోడుకొనిపోయి వాని చెవులలో తన వ్రేళ్ళు పెట్టి ఉమ్మివేసి వాని నాలుక ముట్టి ఆకాశము వైపు కన్నులెత్తి నిట్టూర్పు విడిచి **ఎప్ఫతా** అని వానితో చెప్పెను. ఆమాటకు తెరువబడుమని అర్థము. అంతట వాని చెవులు తెరువబడెను. వాని నాలుక నరము సడలివాడు తేటగా మాటలాడుచుండెను. ఈయన సమస్తమును బాగుచేసియున్నాడు. చెవిటివారు వినునట్లుగాను, మూగవారు మాట్లాడునట్లుగాను చేయుచున్నాడని చెప్పుకొని అపరిమితముగా ఆశ్చర్యపడిరి. మార్కు **(7:32-35)** చెవులను కలుగజేసినవాడు ఆయనే **(కీర్తన 94:9)** యెహోవా – మానవునకు నోరిచ్చినవాడు ఎవడు? మూగవానినే గాని, చెవిటివానినే గాని, దృష్టి కలవానినే కాని, గ్రుడ్డివానినే కాని పుట్టించిన వాడెవడు? దేవుడనైన నేనేకదా? కాబట్టి వెల్లుము. నేను నీ నోటికి తోడైయుండి నీవు ఏమి పలుకవలసినది నీకు బోధించెదనని అతనితో (మోషే) చెప్పెను. **(నిర్గమ 4:11-12.)**

**ఊచ చెయ్యిగల వానిని బాగుచేయుట :-**

ప్రభువు సమాజమందిరములో ప్రవేశించినపుడు అక్కడ ఊచ చెయ్యి గలవాడొకడు కనబడెను, పరిసయ్యులు ఆయన మీద నేరము మోపవలెనని విశ్రాంతి దినమున స్వస్థత పరచుట న్యాయమా అని యేసునడిగిరి. అందుకు యేసు మీలో ఏ మనుష్యునికైనను నొక గొర్రెయుండి అది విశ్రాంతి దినమున గుంటలో పడిన యెడల దాని పట్టుకొని పైకి తీయడా? గొర్రె కంటే మనుష్యుడెంతో శ్రేష్ఠుడు. కాబట్టి విశ్రాంతిదినమున మేలుచేయుట ధర్మమే అనిచెప్పి ఆ మనుష్యునితో నీ చేయి చాపమనెను. వాడు చెయ్యి చాపగా రెండవ దానివలె అది బాగుపడెను. **(మత్తయి 12:9-13)**

మత సంబంధమైన పెద్దలు స్వార్ధపరులు కొన్ని ఆచారములను కల్పించి ఆయా నియామక దినములలో అది చేయకూడదు, ఇది చేయకూడదు, అది తినకూడదు, ఇది తినకూడదు, ప్రయాణము చేయకూడదు మొదలగు వాటిని మంచి పనులు చేయకుండా ఆటంకములు కలుగచేయుచు చాలా నష్టములను కలుగచేయుదురు. ఎప్పుడైనను మేలు చేయుట ధర్మమని ప్రభువు హెచ్చరించు చున్నాడు. బహుజన సమూహములు ఆయన యొద్దకు కుంటివారు, గ్రుడ్డివారు, మూగవారు, అంగ హీనులు మొదలైన అనేకులను తీసుకొనివచ్చి ఆయన పాదముల వద్ద పడవేసిరి. ఆయన వారిని స్వస్థపరచెను. మూగవారు మాట్లాడుటయు, అంగహీనులు బాగుపడుటయు, కుంటి వారు నడుచుటయు, గ్రుడ్డివారు చూచుటయును జనసమూహము చూచి ఆశ్చర్యపడి ఇశ్రాయేలు దేవుని మహిమపరిచిరి. **(మత్తయి 15:30-31.)**

**పాపములు క్షమించు అధికారం :-**

కుమారుడా ధైర్యముగా ఉండుము. నీ పాపములు క్షమించబడియున్నవని పక్షవాయువుగల వానితో చెప్పెను. అయితే నేను పాపులను పిలువవచ్చితిని గాని నీతిమంతులను పిలువరాలేదు. కనికరమునే కోరుచున్నాను బలిని కోరను అను వాక్య భావమేమిటో మీరు వెళ్ళి నేర్చుకొనుడని చెప్పెను. **(మత్తయి 9 :2.13:3)** ముప్పది ఎనిమిది ఏండ్ల నుండి వ్యాధిగల వానిని స్వస్థపరచి యుండెను. అటు తరువాత యేసు దేవాలయములో వానిని చూచి ఇదిగో స్వస్థత నొందితివి, మరి ఎక్కువగా నీకు కీడుకలుగకుండునట్లు ఇక పాపము చేయకుమని చెప్పెను. **(యోహాను 5 :14.**

**వ్యభిచారమందు పట్టబడిన స్త్రీ పాపములు క్షమింపబడుట :-**

వారాయనను పట్టువదలక అడుగుచుండగా ఆయన తల ఎత్తి చూచి మీలో పాపము లేనివాడు మొట్ట మొదట ఆమె మీద రాయి వేయవచ్చునని వారితో చెప్పి మరలా వంగి నేలమీద వ్రాయుచుండెను. వారా మాటవిని పెద్దవారు మొదలుకొని చిన్నవారి వరకు ఒకని వెంట ఒకడు బయటికి వెళ్ళిరి, యేసు ఒక్కడే మిగిలెను. ఆ స్త్రీ మధ్యను నిలువబడియుండెను. యేసు తల ఎత్తి చూచి, అమ్మా వారెక్కడ ఉన్నారు? ఎవరును నీకు శిక్ష విధింపలేదా? అని అడిగినపుడు ఆమె లేదు ప్రభువా అనెను. అందుకు యేసు నేనును నీకు శిక్ష విధింపను. నీవు వెళ్ళి ఇక పాపము చేయకుమని ఆమెతో చెప్పెను. **(యోహాను 8:7 - 11).**

**యేసు పాదములకు అత్తరు పూయుట అధిక పాపములు క్షమింపబడుట :-**

ఒక పరిసయ్యుడు యేసును భోజనానికి ఆహ్వానించాడు. ఆ పట్టణములో పాపములో జీవిస్తున్న ఒక స్త్రీ యేసు పరిసయ్యుని ఇంట్లో భోజనము చేయుచున్నాడని తెలుసుకొని అత్తరు బుడ్డీతో ఖరీదైన అత్తరు తీసుకొని వెళ్ళింది. వెనుక నుండి వచ్చి ఆయన కాళ్ళ దగ్గర నిలుచుండి ఆయన పాదాలను కన్నీటితో తడిపి తన తల వెంట్రుకలతో తుడిచి ముద్దు పెట్టుకొని వాటిపై అత్తరు పోసింది. ఆయన్ను ఆహ్వానించిన పరిసయ్యుడు అది చూచి ఆయన ప్రవక్త అయినట్లయితే తనను ఎవరు తాకేరో ఆమె ఎటువంటి స్త్రీయని ఆమె పాపము చేస్తూ జీవించే స్త్రీయని తెలుసు కుంటాడు అని తన మనస్సులో అనుకున్నాడు. యేసు అతనితో "సీమోను" నీతో ఒక విషయం చెప్పాలి అన్నాడు. ఇద్దరు వ్యక్తులు ఒక షావుకారికి అప్పు ఉండినారు. వారిలో ఒకడు 500 దేనారములు, ఇంకొకడు 50 దేనారములు అప్పుతీసుకొనియున్నారు. ఆ అప్పు తీర్చుటకు వారియొద్ద ఏమియు లేకపోయెను. గనుక అతడు వారిద్దరిని క్షమించెను. ఇద్దరిలో ఎవరు షావుకారి పట్ల ఎక్కువ ప్రేమ కనపరుస్తారు అని అడిగాడు. ఎక్కువ తీసుకొన్నవాడు అనుకొంటాను అని సీమోను సమాధానము చెప్పాడు. యేసు నీ తీర్పు సరియైనది అన్నాడు. తరువాత ఆ స్త్రీ వైపు తిరిగి సీమోను ఈ స్త్రీని చూస్తున్నావా? నేను నీ ఇంటికి వచ్చాను. కాళ్ళు కడుకోవటానికి నీవు నీళ్ళు కూడా ఇవ్వలేదు. కానీ ఈమె తన కన్నీటితో నా కాళ్ళు కడిగి తన తల వెంట్రుకలతో తుడిచింది. విలువైన అత్తరు నా కాళ్ళపై పోసింది. అందు వలన నేను చెప్పేదేమిటంటే ఆమె చేసిన పాపములన్నీ క్షమింపపడ్డాయి.

**(సశేషం)**

సాక్ష్యము

# దేవుడు చేసిన ఉపకారములు

శ్రీమతి.రత్నకుమారి, కరీంనగర్.

యెహోవా ఆశీర్వాదము ఐశ్వర్యము ఇచ్చును. ఈ ఆశీర్వాదము మనము పొందాలంటే మలాకీ : దశమ భాగములను, ప్రతిష్టతార్పణములను నా మందిర నిధులలో ఉంచి నన్ను శోధించుడి. అప్పుడు ఆకాశవాకిళ్ళువిప్పి పట్ట జాలనంత విస్తారంగా ఆశీర్వదిస్తా! పై వాగ్దానాన్ని నమ్మి దాని ప్రకారం చేస్తున్న రోజులలో నేను ఆశీర్వదించబడ్డాను. తర్వాత నేను మరలా దశమభాగం తీయడం నిర్లక్ష్యం చేశాను, మర్చిపోయాను కూడ. నేను నా ఇంట్లో దరిద్రం చూస్తున్నా నా కర్ధం కావడం లేదు, పండ్లు చూసి కొనుకుందామంటే ఇవి ధనవంతులు తినేవి నాకు దొరకవు అనుకుంటూ ఉండేదాన్ని – ఇంట్లో డబ్బాలన్ని ఖాళీ, బాకీలు నన్నెంతో కృంగజేస్తున్నాయి. ఒక రోజు ఏడ్చుకుంటు ప్రార్ధిస్తు ప్రభువును అడిగాను. ప్రభువు నాతో సూటిగా మాట్లడాడు – అమ్మ నువ్వు ఎక్కడ పడిపోయావో జ్ఞాపకం చేసుకొనిలెమ్మని మలాకీ వాక్యం జ్ఞాపకం చేశాడు. దాని ప్రకారం చేయుము అని హెచ్చరించాడు. నాకు ఆర్ధిక పరమైన ఇబ్బంది బహు ఘోరం. 2,500/– జీతం. నా కొడుకు స్కూల్‌కి, నాకు బస్సు చార్జికి, ఇంటి అద్దెకు, పాలుకి వీటికి నా జీతం సరిపోయేది కాదు. దశమభాగం తీయడం చాలా కష్టంగా ఉండేది. అయినాసరే గట్టి నిర్ణయం తీసుకొని ఆ నెల నుండి 250/– రూ దశమభాగం తీస్తున్నాను. చాల కష్టంగా! కాని, నా అప్పులు అలానే ఉన్నాయి – ఆశీర్వాదం పొందినట్లు నాకు ఏమి అనిపించలేదు. అలా కొన్ని నెలలు గడచిన తరువాత ఒకసారి నేను దగ్గరలో ఉన్న సంఘమునకు వెళ్ళి అక్కడ దైవజనుడు చెప్పిన వాక్యం విన్నా! ఆయన మలాకీ 3వ అధ్యాయం వివరిస్తూ మన దశమభాగం అప్పులాగనో, ఎంతో భారంగా తీయడం వల్ల ప్రయోజనం లేదు. ప్రభువుకు ఇచ్చి ప్రతి అవసరతలో ఆయన మీద ఆనుకోవాలి! ఇలా నేను చెయ్యలేదు. పైగ ఎంత బాధగా తీసి, నాకు అవసరం అయినప్పుడు మళ్ళీ అప్పు చేస్తూ ఉండేదాన్ని కాని ప్రభువా! నా కష్టంలో కూడ తీశాను నన్ను ఈ సమస్య నుండి తప్పించి నన్ను ఆశీర్వదించు అని అడగలేదు. పైకి భక్తిగా ఉన్నట్లుండి దాని శక్తిని ఆశ్రయించనిదాననైయున్నాను. ఆ వాక్యం విన్న దగ్గర నుండి నేను దశమభాగాన్నిచ్చి అన్ని సమస్యలలో ఆయన మీద అనుకొని ఇచ్చిందాక దేవునిపై అనుకోవడం నేర్చుకున్నాను. అప్పుడు ఆయన పై ఆనుకొన్నవాళ్ళను పూర్ణ శాంతిమంతులుగా చేస్తానన్న ఆయన వాక్కు నాపట్ల నెరవేరింది. నాలో ఉండే డబ్బు విషయమైన ఆలోచనలు, ఆందోళన, భయం అన్ని మటుమాయం అయ్యాయి. నాకు చాలా చిన్న జీతం, నా జీతం పెంచు అని కాని, ప్రమోషన్ ఇవ్వమని కాని అడగలేదు. అందని వాటిని ఆశించేదాన్ని కాదు. ఒక విషయంలో మాత్రం పదేపదే శోధించేదాన్ని. 5 రొట్టెలు, 2 చేపలు స్త్రీలు, పిల్లలు కాక 5000 వేల మంది పురుషులు తిన్నారు. మరి నా జీతం కూడ చిన్నది. నన్ను 5 రొట్టెలు, 2 చేపలుగా ఆశీర్వదించు. అసలు అవి ఎలా పంచారో నాకు బయలుపరచు ప్రభువా! అని అడిగేదాన్ని. నా ఆర్ధికపరమైన పరిస్థితి సర్కస్‌లో తీగ మీద బొంగు పట్టుకొని నడిచే ఆ అమ్మాయి పరిస్థితిలా అనిపించేది. అంత కష్టంగా ఉండేది. ఈ లోపు నాకు సేవకు ప్రభువు దగ్గర నుండి పిలుపు వచ్చింది. పిల్లల పరిచర్యకు దర్శన రూపంలో పిలుపునందుకొని సంఘములో సండేస్కూల్ నడిపిస్తున్నాను. ఏ జీతం ఆశించలేదు. ప్రతి నెల కంఠత వాక్యం చెప్పే పిల్లలకు, పాటలు పాడే పిల్లలకు నా డబ్బుతో బహుమతులు కొని ఇస్తు పిల్లల్ని ప్రోత్సహిస్తు ఉండేదాన్ని. స్త్రీల కూడికలకు పిలిచిన వారిదగ్గర కానుకలు కూడ అడిగేదాన్ని కాదు. ఏ కానుక ఆశించలేదు. ప్రేమపూర్వకంగా సేవ అంకిత భావంతో చేస్తున్నప్పుడు దరిద్రం ఎంత భారంగా ఉందో! ఇప్పుడు ఆర్ధిక పరంగా అంత ఆశీర్వాదాన్ని నేను చూస్తున్నాను. దేవునికి స్తోత్రం కలుగును గాక! (శేషం)

**సాక్ష్యము**

# లారీ యాక్సిడెంట్ నుండి కాపాడుట

నా చిన్న వయస్సు నుండి, అంటే బైబిల్ చదవడం నేర్చుకున్నప్పటి నుండి, నేను మోకాళ్ళ మీద ఉండి బైబిల్ చదవడం అలవాటు చేసుకున్నాను, మేము చిన్న వాళ్ళం కనుక మా అమ్మ మాకు సామెతలు, కీర్తనలు కుటుంబ ప్రార్ధనలో చదవమని చెప్పేది. నేను 7వ క్లాస్ వరకు అవే చదివాను. 10వ క్లాస్ నుండి ఆదికాండము మొదలు పెట్టి చదివేదానను – చాలా కీర్తనలు కంఠస్తం చేశాను. మేము 10వ క్లాస్‌లో ఉన్నప్పుడు మా హెచ్.యమ్. గారు (గుంటూరు యస్.యస్. హైస్కూల్‌లో హాస్టల్ ప్రతి వారం ఒక కీర్తన కంఠస్థం చేసి, ఆమెకు చెప్పాలి అలా చాలా నేర్చుకున్నాను. మా అమ్మ మాకు యేసయ్యకు నీ జీవితంలో మొదటి స్థానం ఇవ్వాలి అని చెప్తూవుండేది. అది నా జీవితంలో ఇప్పటి వరకు పాటిస్తూనే వున్నాను. నేను నా కంటే చిన్న వారికి గాడ్ ఈజ్ ఫస్ట్ అని చెప్తూ ఉంటాను. అందుకేనేమో దేవుడు నా జీవితంలో ఎన్నో అద్భుత, ఆశ్చర్యకార్యాలు చేశాడు. నా యేసయ్య నాతోనే ఉన్నాడు అనే విశ్వాసం నా కెప్పుడూ ఉంటుంది. (ఇమ్మానుయేలుగా)

యేసయ్య నన్ను ఎన్నో గండాలనుండి, అపాయాల నుండి కాపాడి నా జీవితాన్ని పొడిగించారు. నేను స్కూల్లో ఉద్యోగం చేసే రోజుల్లో రూము దిగి రోడ్డు దాట బోయాను, నాకు స్కూల్ వ్యాన్ అడ్డం ఉంది. కనుక నేను వచ్చే లారీని గమనించలేదు. ఆ లారీ స్పీడ్‌గా నాకు తాకుతూ పాస్ అయిపోయింది. నేను ముందుకు వెయ్యబోయిన అడుగు వెనక్కి వేశాను. అదే అడుగు ముందుకు వేసి ఉంటే ఆ లారీ క్రింద పడి ఆ స్పాట్‌లోనే చనిపోయి ఉండేదానను. లారీ డ్రైవర్ కొద్ది దూరం వెళ్ళి స్లో చేసి తొంగి చూశాడు ఏమయ్యానోనని. దేవుడు తృటిలో ఆ లారీ యాక్సిడెంట్ నుండి కాపాడారు. దేవునికి నా హృదయ పూర్వకమైన వందనాలు చెల్లించాను. దేవునికే స్తోత్రం కలుగును గాక!

**సువార్తకేరీ.** క్రిష్టియన్ పేట. కావలి.


## డాలోస్ బైబిల్ ఇన్‌స్టిట్యూట్

(కేర్ కౌన్సిలింగ్ ఇన్‌స్టిట్యూట్, హైదరాబాదు వారి అనుబంధము)

**ఉచిత రెసిడెన్షియల్ బైబిల్ కోర్సు**

**అర్హతలు**
**10వ తరగతి.**

సంప్రదించండి.
**రెవ. ఎ. మనోహరరావు, *యమ్. ఎ., బి. డి.***
డైరెక్టర్, బేతేలు ఇవాంజిలికల్ అపొస్తలిక్ మినిస్ట్రీస్.
10 – 46 –1, ఫెయిత్ హూమ్,
కచ్చేరిమిట్ట, కావలి. నెల్లూరు జిల్లా. ఆం.ప్ర.
సెల్. 9440637993.
ఫోన్. 08626 – 244195.


## ప్రసంగములు పత్రికలో ప్రచురణ కొరకు పంపవద్దు

**15 వ పేజి తరువాయి భాగం**

| | | |
|---|---|---|
| శ్రీ సుబ్బారావు | బాపట్ల | 200 |
| శ్రీ సి.డి. వాసుదేవ్ | విజయవాడ | 200 |
| డా॥ జాషువా | విజయవాడ | 200 |
| శ్రీ జంగాల ఆనంద్ | ఒంగోలు | 200 |
| శ్రీమతి కూచిపూడి సౌభాగ్యం | ఒంగోలు | 200 |
| శ్రీమతి చంద్రకళ భోయజ్ | ఒంగోలు | 200 |
| బ్రదర్ హరకుమార్ | నెల్లూరు | 200 |
| శ్రీ తెంటు శేకర్ | విజయవాడ | 200 |
| శ్రీ దేవిడ్ రాజు | ఒంగోలు | 200 |
| శ్రీమతి వై. స్వర్ణలత | మంగళగిరి | 200 |
| శ్రీమతి రూత్ జాకబ్ | విజయవాడ | 200 |

కుర్చీ చెప్పిన చర్చీ కథలు. 2

# చందాయే సారాంశం

మళ్ళీ యధావిధిగా ఆదివారం రానే వచ్చింది. స్నానాదికాలు, వ్యక్తిగత ప్రార్ధనా సమయాలు, మార్కెట్టుకి వెళ్ళి రావడాలు గడిచాయి. చర్చికి వెళ్ళే వేళ అవుతుంది. డ్రెస్సింగ్ టేబిల్ ముందు తల దువ్వుకుంటున్న నా వైపు చూస్తూ అయ్యగారు ఈరోజు హుషారుగా ఉన్నారేమిటో? అంది శ్రీమతి నవ్వుతూ. చర్చిలోని కుర్చీ తాలూకూ కుతూహలంలో మునిగి తేల్తూ "ఏం లేదు గాని చర్చిలో ఓ స్పెషల్ సాంగ్ పాడకూడదూ?" అన్నాను. అప్పటికింకా కుర్చీ సంగతి మా ఆవిడకి చెప్పనేలేదు. ఈ వారం కథ కూడా విని ఏకంగా చెప్పేద్దామని నా తలంపు.

"ఆ! ఏం పాటో లెండి" అంది.

"అలా తలాంతుల్ని దాచుకోకూడదోయ్! వాటిని ప్రభువు మహిమార్ధం వాడాలి" హితవు చెప్పాను చిరునవ్వుతో. "నిజమే కాని సమయం, సందర్భం ఉండొద్దటండీ? నేపాడేస్తానని ముందుకు దూకమంటారా! ఏమిటి?" కించిత్తు అయిష్టం చూపుతూ అంది.

"అలా దూకేవాళ్ళకి టైం ఇచ్చారు కదా అని పన్నెండు చరణాల పాటల్తో ప్రాణం తీసేవాళ్ళు ఉన్నారోయ్ భక్తి అటుంచి గుర్తింపుకోసం పాట్లు" అన్నా నవ్వుతూ ఇంతలో మా పిల్లలు రెడీఅయి వచ్చారు. డ్రాయింగ్ రూంలోకి బైబిళ్ళతో ఒక్క మిమిషం అంటూ వెళ్ళిన శ్రీమతి అరగంట తర్వాత కాని రాలేదు.

ఒకవైపు న్యూస్ పేపర్ మరో వైపు వాచీ చూసుకోవడం టెన్షన్, టెన్షన్. నా తొందరనాది. ఎట్టకేలకు మా హోంమినిష్టర్ గారి రాకతో అందరం చర్చివైపు కదిలాం.

"అమ్మయ్య!" కుర్చీ ఖాళీగానే ఉంది. వెళ్ళి కూర్చున్నాను. ఈసారి ఎందుకో మా ఆవిడ పాస్టరమ్మను కలిసేందుకు వెళ్ళలేదు. పాటల పుస్తకంతో స్పెషల్ సాంగుతో కుస్తీ పడుతోంది కాబోలు అనుకున్నాను.

"హలో! హౌవార్‌యూ! ఎలా గడిచిందీ వారం?" కుశల ప్రశ్నలు వేసింది కుర్చీ. నా కెంతో ముచ్చటేసిందనుకోండి. "ఫైన్ మిత్రమా! నీవేమిటి ఇలా దుమ్ముకొట్టుకుపోయి ఉన్నావు" అన్నాను.

"ఆ! అందరు తమ సొంతకార్యములనే చూచుకొనుచున్నారు గాని, యేసుక్రీస్తు కార్యములను చూడరు అని ఫిలిప్పీ రెండు ఇరవై ఒకటిలో ఉంది చూల్లేదా?" అంది విచారంగా.

"అయ్యో సారీ మిత్రమా! ఒక్క క్షణం" అంటూ లేచి నా కర్చీఫ్‌తో శుభ్రం చేసి కూచున్నాను.

"థాంక్స్! థాంక్స్! అన్నట్టు కథ రాసేవా?" అడిగింది కుర్చీ. "వ్రాయడం అయింది 'పత్రిక' కు పంపడమూ అయింది" అన్నాను.

"నిండా వందనాలు మిత్రమా! సరే మరి. మళ్ళీ ఆరాధన మొదలు పెట్టేస్తారేమో కథ చెప్తా విందువు! అంది కుర్చీ గంభీర స్వరంతో.

"నీదే ఆలస్యం" అన్నా. కుర్చీ చెప్పడం మొదలు పెట్టింది. "అది కూడా ఒకానొక చర్చి. ఓవందమంది దాకా ఉండొచ్చు సంఘస్తుల సంఖ్య. పాస్టరే అన్నిటికి అధ్యక్షుడు, కోశాధికారి, కార్యదర్శి గట్రా బిరుదాంకితులైన ఏ పాలకవర్గమూ లేని ఒక స్వతంత్ర రాజ్యం."

"ఇకనేం!" నా ప్రశ్న.

"విను! అయితే పాస్టరుగారు బోధ మొదలుపెట్టాక వినేవాళ్ళు అరుదు. సహోదరీలు ఇంటికథలు, వంటకథలతో గుసగుసలు మాట్లాడుకుంటూ పోతుంటారు. సహోదరులేమో ఆఫీసు గొడవల్ని, దేశ రాజకీయాల్ని చల్లని మెల్లని స్వరాలతో కబుర్లాడుకుంటూ ఉంటారు.

మరీ ముఖ్యమైన సంగతులుంటే బయటికి చెక్కేసి తర్జన, భర్జనలన్నీ ముగించుకుని చందా పట్టే వేళకి లోపలికి రావడం అక్కడి రివాజు. కారణం ఏమిటి అని నీకు అనుమానం రావొచ్చు చెప్తా విను. పాస్టరుగారు ఏ వాక్యం తీసుకున్నా దాన్ని అటు త్రిప్పి, ఇటు త్రిప్పి దాతృత్వం దగ్గర

తెచ్చి కట్టేస్తారు. ఇవ్వాలి, ఇవ్వాలి ఇస్తూ పోవాలి అనేదే ఆఖరికి తేలే సారాంశం.

ఒక పర్యాయం ఏమైందంటే ఒక కొత్త ప్రసంగీకుణ్ణి పాస్టరుగారు ఆహ్వానించారు. ఆరాధనకు ముందే వారితో "అయ్యా! సంఘం దాతృత్వం విషయంలో వెనుకబడి ఉంది. ఆ విషయంలో సరిచేయబడాలని గట్టిగా చెప్పండని" హెచ్చరించాడు. సరేనని తలూపిన ప్రసంగీకుడు ప్రభువు రెండవ రాకడ గురించి బోధించి కూర్చున్నాడు.

అంతే పాష్టరు గారికి ఎక్కడలేని కోపం ముంచుకు వచ్చింది. చందా మాటే ఎత్తని ప్రసంగీకునిపై కాదు.ఏనాడూ కూర్చోని విధంగా అందరూ సావధానంగా కూర్చుని వాక్యం విన్న సంఘస్థుల ధోరణికి.

సరే! కానుకలు పట్టడం ముగిశాక, కానుకలకోసం ప్రార్థన చేసారు పాష్టరుగారు.అరగంట పాటు సాగిన ఆ ప్రార్థనలో వారు దాతృత్యం గురించి ఒకరకంగా బోధే చేశారో ప్రార్థనే చేశారో ప్రభుకే ఎరుక!

అంతే ఖంగు తిన్న కొత్త ప్రసంగీకుడు తన తప్పు తెలుసుకుని, సిద్ధపాటు, నడిపింపును బట్టి అలా బోధించాల్సి వచ్చిందని పాష్టరు గారికి సంజాయిషీ ఇచ్చుకున్నారు. ఏకాంతంలో "పోన్లెండి" అని పెదవి విరిచిన పాస్టరుగారు ఆ ప్రసంగీకుడికి మళ్ళీ అవకాశం ఇవ్వలేదు.

ఇలా మూస బోధ చేసేవారు కొందరైతే రక్షణ సందేశము, వాక్యోపదేశము విడిచి సంఘ సిద్ధాంతలే ఎప్పుడూ ఏకరువు పెట్టేవారు మరికొందరు. ముందు ఆత్మలో రక్షించబడాలి, ఆ భారంతో పనిచేయాలి. ఆత్మలు రక్షించబడితే, దైవ క్రమంలో పెంచబడితే అట్టివారు తప్పక వాక్య విధేయులౌతారు. ప్రభువు పనిలో ముందుండాలి కాని ఊరకే దాతృత్వాలపై ఊకదంపుడు బోధలు ఎన్ని చేస్తే ప్రయోజనం ఏమిటి? ఇది సరైన పనేనా? ప్రశ్నించింది కుర్చీ. "నిజమే మిత్రమా! నేను ఆలోచించనే లేదు" అన్నాను అర్థోక్తిగా. "సరే! ఆరాధన మొదలౌతుంది, మళ్ళీ మాట్లాడుకుందాం ఈ వారానికి సెలవు" అంది కుర్చీ. నేను ప్రారంభ కీర్తనతో శృతి కలిపాను.

**(సశేషం)**

# తేదీల మార్పు

## హన్నాకృప మెమోరియల్ చర్చ్

### సమర్పించు

## యేసుతో ఐదు అద్భుత పండుగ రోజులు

## యూత్ క్యాంప్

**మే 25 నుండి 29 వరకు**

**మంగళ, బుధ, గురు, శుక్ర,, శని వారాలు**

**జాయ్‌ఫుల్ ప్రోగ్రామ్ :**

'చక్కని విశాలమైన ప్రదేశంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో, నూతనమైన స్నేహితులతో, మనోహరమైన సంగీతముతో, క్రీస్తుతో ఆనందంగా సాగే ఐదు రోజుల గాస్పెల్ క్యాంప్‌కు యువతీ యువకులకు మా ఆహ్వానం.

**లొకేషన్ :**

గ్రేస్ సిటీ, దవురోళ్ళపల్లి గ్రామం, ఒ.డి.సి. మండలం, కదిరి తాలూకా, అనంతపురం జిల్లా.
(ఒ.డి.సి. సెంటర్ దగ్గరగల కొండకమర్ల నుండి గ్రేస్ సిటికి వ్యాన్ ఏర్పాటు చేయబడింది)

**క్యాంప్ సెటప్ :**

రిజిస్ట్రేషన్ ఫీజు లేదు.
ఉచిత భోజన వసతి కలదు.

**మీరు చేయవలసినది :**

క్యాంప్‌కు బైబిలు, పెన్ను, నోట్సు, మీ వ్యక్తిగత వస్తువులు తెచ్చుకోవలెను.

ఇట్లు
**నతానియేల్ ఆర్. కొడవటికంటి**
యు.సి.యల్.ఐ. చర్చి, హిల్‌కాలనీ
ఒంగోలు – 523 001
ఫోన్ : 9908822365

# ఫాదర్ హయ్యర్ (1793 - 1873) 2

**(ఆంధ్రలో సేవ 1842 - 1871)**

ఆ ఆహ్వానముకు హయ్యరు ఆనందముతో ఉబ్బితబ్బిబ్బైనాడు. 21 సంవత్సరముల క్రితము (1775) అదే దేవాలయములో తాను బాప్తిస్మం తీసికొనుట, 7 సంవత్సరముల క్రితము అదే దేవాలయములో (1809) నిర్ధారణ పొందుట జరిగినది. ఆనంద పరవశుడైన హయ్యరుగారి తండ్రి జోహన్, ఈ వార్తను ఎంతో మందికి సగర్వముగా తెలియజేశాడు. సామాన్య కుటుంబములో జన్మించిన తన కుమారుడు సీయోను దేవాలయములో వాక్యోపదేశము చేసే స్థితికి ఎదిగినాడని వినుటకంటె తండ్రికి వేరెక్కువ సంతోషమేముంటుంది. "పుత్రోత్సాహము తండ్రికి" అంటే ఇదే కదా!

అమెరికాలో వేదాంత విద్యనభ్యసించి, తిరిగి తన స్వగ్రామము వచ్చిన, అనగా తమ ఊరివాడైన హయ్యరు. తమ దేవాలయములోనే దేవుని వర్తమానము అందింపబోతున్నాడను వార్త దావానలంలా వ్యాపించినది. సుమారు రెండు వేలమంది హెల్మ్‌స్టేడ్ గ్రామస్తులు దేవాలయముకు హాజరైనారు. చాలా సంవత్సరములైన తర్వాత దేవాలయము నిండినది. దేశాభిమానమెంత గొప్పదో కదా! ప్రార్ధన పూర్వకముగా సిద్ధపడినాడు. ఆనాటి బోధనాంశమును పదే పదే ధ్యానించుకొనినాడు. అన్నిటి కంటే ముఖ్యంగా దేవునిపై ఆధారపడినాడు. ఉత్సాహ వంతుడైన యువకుడు గొప్ప ఉత్తేజముతో మత్తయి6: 6లో ఉన్న "నీవు ప్రార్ధన చేయునప్పుడు" అను అంశముపై చేసిన ప్రసంగం (జూన్. 13,1816) సంఘస్తులలో గొప్ప ఉజ్జీవమును కలిగించినది. వారు దేవుని మహిమపరచారు. హయ్యరును అభినందించినారు. అతని ప్రసంగమునకు సీయోను సంఘసభ్యులందరు ఆనందపరవశులైరి. ఎంత గొప్ప భాగ్యం! ఎంత ఘనత!! దేవునికి స్తోత్రము, ఆమెన్, హల్లెలూయ.

వేదాంత విద్యతోపాటు లౌకిక విద్యను కూడా కొనసాగించుచున్న హయ్యరు 1815లో మెట్రిక్యులేషన్ పరీక్షయందు ఉత్తీర్ణుడైనాడు. తల్లి ఎంతగానో ఆనందించింది. అదే సంవత్సరము (1815) నెపోలియన్ ఎల్బా జైలు నుండి పారిపోయాడు. మరలా యుద్ధము వస్తే హయ్యరు సైన్యములో చేరవలసి వచ్చునేమో దీనిని తప్పించుకొనుటకు అతడు అమెరికా వెళ్ళవలసివచ్చెను. హయ్యరు కూడా అదే ఆలోచనలో ఉన్నాడు. అయితే ఈలోపు తన తల్లి తీవ్ర అనారోగ్యమునకు గురియైనది. తల్లి హయ్యరు మీద బెంగపెట్టుకొని వుందని అన్న కార్లో చెప్పాడు. ఒక వేళ హయ్యరు సైన్యంలో చేరవలసి వస్తే, తమ్మునికి బదులుగా తాను సైన్యములో చేరుటకు సిద్ధముగానున్నానని అన్న చెప్పినాడు. ఇదియే కదా! అన్నదమ్ముల అనుబంధము, అనురాగము! హయ్యరు తన తల్లిని దర్శించి ఆమెను ఆనందపరిచినాడు. చాలా సంవత్సరముల తర్వాత అందరు కలిసికొని ఆనందించే అవకాశాన్ని దేవుడు అనుగ్రహించాడని సంబరపడుతూ చెప్పింది. ఆమె మాత్రము మరణమునకు సిద్ధపడివున్నది. దైవ భక్తికి, మంచితనానికి ప్రతీకయైన తన తల్లి ఆనందము పూర్తిగా తీరకముందే ఆమె తన 57వ యేట (1815 సెప్టెంబరు) దివంగతురాలైనది. తనను ఎంతగా ప్రేమించిన తల్లి, దైవభక్తిలోను, క్రైస్తవ క్రమ శిక్షణలోను తనకు చక్కని తర్ఫీదు నిచ్చిన తన తల్లి మరణము హయ్యరును ఎంతగానో కృంగదీసింది. 1816లో అమెరికాకు తిరిగివెళ్ళిన హయ్యరు గోటింజన్ వేదాంత విశ్వవిద్యాలయములో చేరి 18 నెలలు అక్కడ విద్యాభ్యాసము గావించాడు. తదుపరి ఐరోపాలో పర్యటించినాడు. ఈ పర్యటన హయ్యరుకు కొంత మానసిక పరిపక్వతను ప్రసాదించుటయేకాక, తల్లి మరణమును మరిపించింది.

**2. సువార్త సేవ ప్రారంభము, వివాహము.**

క్రీ॥శ॥ 1816లో హయ్యరు అమెరికాకు తిరిగి వెళ్ళినాడు. తన 24వ ఏట (1817) పెన్సిల్వేనియా

మినిస్టీరియంలో గురుపరిచర్యకు అభిషేకింపబడినాడు. తదుపరి పాస్టర్ల సమావేశమునకు కూడా హాజరగుట మాత్రమే కాదు కాని సువార్తను ప్రకటించు ఉపదేశకునిగా లైసెన్సు (అనుమతి) పొందినాడు. ఇంగ్లీషు, జర్మనీ భాషలలో ఉపదేశించగల పాస్టర్లు కంబర్‌లాండ్‌లో కావలసి వచ్చినది. దానికి తగినవాడు హయ్యరు ఒక్కడే, 25 సంవత్సరముల ప్రాయము గల హయ్యరు మేరీలాండ్ రాష్ట్రములోని కంబర్లాండ్ పేరిష్ (గురుమండలము)లో 1818లో సేవ ప్రారంభించాడు. ఈ పేరిష్ 60 మైళ్ళ పొడవు, 30 మైళ్ళ వెడల్పు కలిగి అతి విశాలమైనది. తన అవిరళ కృషి ఫలితముగా 81 మందికి బాప్తిస్మములు, 87 మంది యౌవ్వనులకు నిర్ధారణ ఇచ్చినాడు. పశ్చిమ పెన్సిల్వేనియా, ఇండియానా, ఇలినాయిస్ జిల్లాలలో హోమ్ ఫీల్డ్ మిషనరీగా ఏర్పాటుచేయబడినాడు.

ఇక ఆయన వ్యక్తిత్వమునకు వస్తే హయ్యరు 5.6 అడుగుల ఎత్తు, నీలికళ్ళు, వాలి చూపులు, గ్రద్ధముక్కువంటి ముక్కు కలిగిన దృఢకాయుడు. ఆయనతో సంభాషించడం ఎంతో ఆనందముగాను, హాస్యభరితముగాను ఉంటుంది. ముఖ్యముగా ఆయనలోని కార్యదీక్ష, పట్టుదల ఆయనను ఉన్నతునిగా చేసినవి. ఇప్పుడాయన 24 సంవత్సరాల వయస్సు కలిగిన యవ్వనుడు. పేరిష్‌లలో పాదిరిగా పనిచేయు వ్యక్తి తప్పక వివాహితుడు కావాలి. ఇది హయ్యరు విషయములోను తప్పనిసరి, బ్రహ్మచారియైన హయ్యరు ఒంటరిగా ఆశీర్వదింపబడటానికి ఇష్టపడలేదు. వివాహము తప్పనిసరి.

శ్రీమతి & శ్రీ కెప్టెన్ వెబ్ లు ఫిలదెల్ఫియా వాసులు. వారికి మేరీ వెబ్ గాష్ అను 30 సంవత్సరముల వయస్సుగల కుమార్తె కలదు. అప్పటికే ఆమె ఇద్దరు పిల్లలకు తల్లియైన విధవరాలు. హయ్యరు కంటె ఆమె ఆరు సంవత్సరములు పెద్దది. అయినా అతని ఇష్టము ఎవరు కాదనగలరు? హయ్యరునకు మేరీ వెబ్ గాష్‌తో 1819లో వివాహము జరిగినది. ఈ వివాహము ప్రథమ శ్రేణికి చెందిన సాహసోపేతమైన విశ్వాస కార్యమని చెప్పవచ్చును.

మేరీవెబ్ గాష్ నేటినుండి శ్రీమతి హయ్యరు అయినది. పేరుగాంచిన ఒక ఫాదరు గారి సతీమణి. ప్రప్రథమములో సేవా అనుభవము లేకపోయినను, ఆమె క్రమక్రమముగా వాక్యమునందు అనుభవము, సంఘ కార్యక్రమములందు ఆసక్తి కనుపరచినది. భర్త అడుగు జాడలలో నడిచిన సాధ్వీమణి. మిడ్‌విల్ పేరిష్‌లో పని చేయుచున్నప్పుడు 53 మందికి బాప్తిస్మములు, 50 మందికి నిర్ధారణ యిప్పించినాడు. అక్కడే దేవాలయము కట్టించి, 40 ఎకరములు స్థలము కూడా కొన్నాడు. 150 మంది బాల బాలికలతో ప్రథమ సండేస్కూలును స్థాపించినాడు. ఈ విధంగా పేరిష్‌లో గొప్ప సేవచేశాడు. దీనికి మేరీహయ్యరు సహకారము ఎంతో ఉన్నది. పశ్చిమ పెన్సిల్వేనియాలో ఉండగా అనేక సంఘములను స్థాపించి, దేవాలయములను నిర్మించడమే గాక, 74 చోట్ల సండేస్కూళ్ళను ప్రారంభించుట కూడా జరిగినది. ఇండియానా, పెన్సిల్వేనియా, మిస్సోరి, ఇలినాయిస్‌లలో గొప్పసేవ చేశాడు హయ్యరు. అనేక సంఘములలో చిన్నపిల్లలకు బాప్తిస్మముద్వారా మనము దేవుని రాజ్యంలో చేరగలము. యేసుప్రభువే స్వయముగా "చిన్న పిల్లలను నా యొద్దకు రానీయుడి, దేవుని రాజ్యము యిలాంటి వారిదే" అని చెప్పాడు కదా! వారిని విశ్వాసములోనికి బాప్తిస్మము ద్వారా నడిపించు బాధ్యత తల్లిదండ్రులది, మీ చిన్న పిల్లలకు బాప్తిస్మమిచ్చుటకు ఎవరూ మిమ్మును ఆటంకపరచకూడదు బాప్తిస్మమును గురించి లూథరన్ సిద్ధాంతము బైబిలు మీదే స్థాపించబడిందని వక్కాణించి చెప్పినాడు.

మేరీ తన భర్తకు ఐదురుగు బిడ్డలను ప్రసాదించినది. సోఫియా అనే పెద్ద కుమార్తె జనవరి 7, 1818లో జన్మించినది. (1) సోనీ (2) కార్ల్‌హెన్రీ (3) మేరీ ఆన్ (4) హెన్రీటా (5) ఎలిజబ్రియా ఫిలిఫ్స్ అను ఐదుగురు బిడ్డలు కలరు. హయ్యరు సువార్త సేవలో సంఘ కార్యక్రమములలోను ఎడతెరిపిలేకుండా సంఘములలో తిరిగి సేవచేయుచుండెను. కొన్ని సమయములో కొన్ని దినములు, వారములున నెలలు కూడా యింటికి దూరముగా వుండి సేవచేయుచుండేవాడు.

**(సశేషం)**

**మీ జీవితానికో అద్భుతం అవసరమా?**

అలాగైతే గుంటూరు, కన్నవారు 4వ లైన్లోని ఎల్షద్దాయ్‌చర్చిలో

**ప్రతినెల రెండవ శనివారం రాత్రి 10గంటల నుండి ఉదయం 5 గంటల వరకు**

ప్రజలందరికీ **జరిగే సంపూర్ణరాత్రి ప్రార్థనారాధన** లో ఆహ్వానం

బంధుమిత్ర సమేతంగా పాల్గొని దైవాశీస్సులు పొందండి.

అంతర్జాతీయ సువార్తికులు, అద్భుతఘడియ T.V.కార్యక్రమ సందేశకులు (9 నిమిషాలు గుండె ఆగి మృతిచెంది యేసుప్రభుని కృపవలన సజీవులైన) **బిషప్ డా॥ శాంతవర్ధన్ గారు** దైవ సందేశమిచ్చి ప్రతిఒక్కరికి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు.

గమనిక: గుంటూరు, ఎల్షద్దాయ్‌చర్చిలో ప్రతి ఆదివారం ఆరాధన ఉదయం 11-00 గంటల నుండి మధ్యాహ్నం 2-00 గం॥ల వరకు

ప్రతి మూడవ శనివారం సా॥ 6 గం॥ల నుండి రాత్రి 10గం॥ల వరకు విజయవాడ, ప్రభోధబుక్‌సెంటర్, C.S.i ఆడిటోరియంలో వీరిచే మహిమాన్వితసభ జరిగించబడును.

ప్రతి సోమవారం ఉదయం **గం. 6-30 ని.లకు "అద్భుతఘడియ"** T.V కార్యక్రమం '**శుభవార్త**' T.V ఛానల్లో వెలువడును.

అత్యవసరప్రార్థనాఅక్కరలకుఫోన్(0863)2354536,సెల్:09848113886

Email:santhavardhan@yahoo.com.

Web:www.goodnewsmessengers.org.in

**FOR FREE CORRESPONDENCE COURSES WRITE TODAY**

ABUNDANT LIFE STUDIES, P.O. BOX-318,
GUNTUR-522004 (CELL:9959952838)

Website:www.abundantlifestudies.org.in

**సమృద్ధి జీవం అధ్యయనాలు**

(ఇంగ్లీష్, తెలుగు భాషలలో)

ఉచిత కరస్పాండెన్స్ కోర్సుల నిమిత్తం నేడే మాకు వ్రాయండి.

మా అడ్రస్: అబండెంట్ లైఫ్ స్టడీస్, పోస్ట్‌బాక్స్-318,
గుంటూరు-522004 (ఫోన్:9959952838)

**మీ వీడియో, ఆడియో అక్కరలకై సంప్రదించండి**

**జేకి డిజిటల్స్**

1/2 సూర్యటవర్స్(బెంజిసర్కిల్ వద్ద)
నారాచంద్రబాబునాయుడు కాలనీ
విజయవాడ-520010
(ఫోన్:9849819094)

**For your**
**VIDEO & AUDIO NEEDS VISIT**
**JAKIE DIGITALS,**
**VIJAYAWADA-520010**


# సువార్తలేని కరువు ప్రాంతములు

**10 గ్రామములకు ఒక్క సువార్తికుడు, సంఘకాపరి కూడా లేని సువార్త కరువు ప్రాంతముల విషయములో ఆత్మల భారము కలిగిన సువార్తికులు, సంఘకాపరులు, మిషన్ ఆర్గనైజేషన్స్ మమ్ములను సంప్రదించినచో పై ప్రాంతముల వివరములు తెలియజేసేదము.**



క్విజ్ **65**

# మే నెల ప్రశ్నలు

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే
ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**కీర్తనలు ప్రారంభం 60 నుండి 80 వరకు**

**1. (ఎ). దేవుని పర్వతము ఏది, దేవ పర్వతము అనగా ఏది?**

**2. గతనెలలో అప్పుతీర్చని వారే ధనవృద్ధి చేసికొందురు - నిజమేనా ?**

### ఈ నెల పోషకులు :

| | | |
|---|---|---|
| డా ॥చిక్కాల నతనయేల్ ఫ్రెడ్రిక్ | చీరాల | 2000 |
| శ్రీ జంగా ఆనంద్ బాబు ,చర్చి కాంపౌండ్, చీరాల | | 2000 |
| బిషప్.డాక్టర్.ఎమ్.ఎస్.శాంతవర్ధన్, | గుంటూరు | 1000 |
| శ్రీ యడవల్లి ప్రసాదరావు | వరంగల్ | 1000 |
| శ్రీమతి పంతగాని స్వతంత్ర కుమారి,రాజమండ్రి | | 1000 |
| డా ॥ హూస్సేనయ్య | బేస్తవారిపేట | 1000 |
| శ్రీ చేబ్రోలు సాల్మన్ రాజు | నర్సరావుపేట | 1000 |
| శ్రీ జడ్ సి. దేవదానం | కర్నూలు | 1000 |
| శ్రీ కృపారావు | యు.యస్. ఎ | 1000 |
| కుమారి సరోజిని దానం | యు. యస్. ఎ | 1000 |
| డా ॥ మణిబాబు స్నేహ దయాగ్నో.. ఒంగోలు | | 1000 |
| శ్రీమతి లూర్దుమేరి | కర్నూలు | 1000 |
| శ్రీ బొప్పూరి విజయం | బేస్తవారిపేట | 1000 |
| శ్రీ నిరీక్షణ కుమార్ | విజయవాడ | 600 |
| శ్రీ జకరయ్య | హైదరాబాదు | 600 |
| శ్రీ కొదమల ఆర్డర్ ప్రసన్నకుమార్ | కర్నూల్ | 600 |
| శ్రీమతి విజయకుమారి | ఒంగోలు | 600 |
| అపో॥ ఎబినేజరు | హైదరాబాదు | 500 |
| శ్రీ కారుమంచి ప్రభుదాస్ | దుగ్గిరాల | 500 |
| శ్రీమతి. దేవకరుణమ్మ | చీమకుర్తి | 500 |
| కుమారి గద్దల శాంతకుమారి | కరవది | 500 |
| శ్రీ కట్టా వినయ కుమార్ | హైదరాబాదు | 500 |
| శ్రీ సి. పురుషోత్తం | ఒంగోలు | 500 |

ఏప్రిల్ నెల ప్రశ్నలకు జవాబులు:

**1. అప్పు తీర్చని వారెవరు?**

జవాబు : భక్తిహీనులు **(కీర్తనలు 37:21.)**

**2. కొండ ప్రసంగములో చెప్పబడని ధన్యులు ఎవరు?**

జవాబు : ఆత్మలో కపటము లేనివాడు**(కీర్తనలు 32:2)**
యెహోవా తమకు దేవుడుగా గల జనులు,
ఆయన తనకు స్వాస్థ్యముగా ఏర్పరచుకొను జనులు
**(కీర్తనలు 33:12)**
ఆయనను ఆశ్రయించు నరుడు ధన్యుడు **(కీర్తనలు 34:8)**

**3. కనానుదేశములో, ఇశ్రాయేలీయులకు విజయము కలుగజేసినది ఎవరని కోరహు కుమారులు ధ్యానము చేసిరి?**

జవాబు : నీ రక్షణ హస్తమే నీ బాహువే నీ ముఖకాంతియే **(కీర్తనలు 44:3)**

**జవాబులు వ్రాసిన వారు :**
**శ్రీమతి జి. అన్నమ్మ డానియేల్, (నర్సరావుపేట)**
**పి . శాంతాగ్రేస్, (మచిలిపట్నం)**
**బత్తుల ఆనీమేరి, (హైదరాబాదు)**
**తాతపూడి ప్రవీణ, (చెన్నై)**

| | | |
|---|---|---|
| రెవ. డా ॥ ఎబినేజర్ | విజయవాడ | 500 |
| శ్రీ తన్నీరు శ్రీనివాసులు | చీరాల | 500 |
| శ్రీమతి రజని పాల్ | కర్నూల్ | 500 |
| శ్రీమతి విజయమ్మ సుబ్బారావు | ఒంగోలు | 500 |
| శ్రీ కాళె | ఒంగోలు | 500 |
| రెవ. డా ॥ సామ్రాట్ | ఒంగోలు | 500 |
| బిషప్ పీస్ శాంసన్ బి. | ఒంగోలు | 500 |
| డా ॥ బి. డేవిడ్ లివింగ్‌స్టన్ | మార్కాపురం | 500 |
| శ్రీ మైకెల్ | కర్నూల్ | 300 |
| రెవ. డేవిడ్ నీలకాంత్ | నెల్లూరు | 300 |
| శ్రీమతి అరుణ | మద్రాసు | 300 |
| శ్రీమతి పుష్పరాణి | ఒంగోలు | 300 |
| శ్రీమతి ప్రసన్నభారతి | ఒంగోలు | 300 |
| శ్రీ ఎడ్విన్ పాల్ | ఒంగోలు | 300 |
| డా ॥ విజయలక్ష్మి , | చీరాల | 200 |

**తరువాయిభాగం 9 వ పేజిలో**

పెద్ద కథ

# విశ్వాసంలో మరో మెట్టు 7

ఫిబ్రవరి 8న నా భార్య మరలా నా కళ్ళు పచ్చగా ఉన్నాయిని చెప్పి ఆసుపత్రికి వెళ్లమంది. పసికిర్లు వచ్చిన వాళ్లంతా భయపడి చస్తారు. డాక్టరు దగ్గరకు పోతే కఠినమైన భోజన ఆంక్షలు పెట్టి మజ్జిగ మాత్రమే త్రాగి ఉండాలని అంటారు. శరీరంలోని జబ్బును ఎదుర్కోటానికి శక్తి ఆహారంలో వస్తుంది, అదే తగ్గిపోతుందులే అని డాక్టరు దగ్గరుకు వెళ్లకుండా, పత్యం చేయకుండా నెల రోజులు ఉన్నాను.

ఒకరోజు మధ్యాహ్నం నా స్నేహితుడు గవర్నమెంటు హాస్పిటల్లో కంటి వైద్యుడైన డాక్టరు మురళి వచ్చి, నా కళ్ళు చూచి ఆశ్చర్యపోయాడు. నెల రోజుల నుండి నువ్వు నన్ను చూడటానికి రాలేదు. సంగతి ఏమిటో కనుక్కుందామని వచ్చాను అన్నాడు. వెంటనే ఆయన బండి మీద గవర్నమెంటు హాస్పిటల్‌కి తీసుకెళ్ళి నన్ను చేర్పించాడు.

ఒక నెలరోజులు అక్కడ ఉన్నాను కాని ఏ మాత్రం నయం కాలేదు. నా తమ్ముడు జోషి ఇంటికి తీసుకొని వచ్చి స్టేషన్ దగ్గర వున్న చలపతి అనే నాటువైద్యుని పిలిపించాడు. ఆయన నెల రోజులు వైద్యం చేశాడు. ప్రతిరోజు గంధం నూరించి ముద్దలు మింగించే వాడు. ఇంకా ఏవో చూర్ణాలు మింగించాడు. కడుపు రోజురోజుకి పెరిగి పెద్దదై ప్యాంటు వేసికోలేకపోయాను.

మా ప్రక్కింటి వెంకటేశ్వర్లుగారింటికి వెళ్ళాను. ఆయన నాతో మాట్లాడుతూ 'ఇవన్నీ ఏమీ పనిచేయవండీ, ఇంకొల్లు పోయి కాల్పించుకుంటే తగ్గిపోతుంది, ఆదివారం వెళ్దాము' అన్నాడు. ఆయన ప్రక్కనే కూర్చున ఒక డాక్టరు 'అదంతా ఎందుకు ఆదివారం లోపల నయం చేస్తాను, మా హాస్పిటల్‌కి రండి' అన్నాడు. సరేనని ఒంగోలులోనే వున్న ఆయన హాస్పిటల్‌కి వెళ్ళి రక్తపరీక్ష చేయించుకున్నాను. ఒకటిన్నర నెల మందులు వాడాను. అయినా ఏమీ నయం కాలేదు.

అక్కడ నుండి నల్లూరి నర్సింగ్ హోమ్‌కి వెళ్ళాను. అప్పటికి నాలుగు నెలలు గడిచిపోయాయి. నర్సింగ్‌హోమ్ వారు ఒక నెల మందులు వాడి మద్రాసుకాని, హైదరాబాద్ కానీ అపోలో హాస్పిటల్‌కి వెళ్ళండి ఇక్కడ నయంకాదు అన్నారు. కాని నేను ఆ ప్రయత్నమే చేయలేదు. అపోలోకి వెళ్ళాలంటే ఎంత తక్కువ అయినా 50 వేలు అవుతుంది. నేను అప్పు చెయ్యను, చందా అడుగలేను. అప్పటికి నాకు 60 సంవత్సరాలు. సగం ప్రపంచం తిరిగాను. స్వదేశంలో ముప్పాతిక భాగం చూశాను. ఆరు నవలలు రాశాను. 9 మంది పిల్లలు ఉన్నారు. వారందరూ పెద్దవాళ్ళయి ఎవరి కాళ్ళమీద వాళ్లు బ్రతుకుతున్నారు. ఇంక నేను చనిపోయినా అంతగా బాధపడే వాళ్ళు ఎవరూ లేరు. అప్పుచేసి చచ్చిపోతే ఎంత అసహ్యం?

మా తమ్ముడు జోషి తన కారు ఇచ్చి కొద్దిగా డబ్బు ఇచ్చి హైదరాబాద్ పంపించాడు. ఆ డబ్బుతో అపోలో గేటు వద్దకు కూడ పోలేము. హైదారాబాద్ నుండి తిరిగి వచ్చిన తర్వాత ఇంకా బలహీనమయ్యాను. ఇంట్లో మనుష్యులు ఒక ప్రక్క పిలిస్తే ఇంకొక ప్రక్కకి పోతున్నారు. అయిదు నెలలు మంచంలో ఉన్నవారు ఎవరైనా ఆప్తులకు బరువే. ఇందులో అబద్ధం ఏమీ లేదు. నేనైనా అంతేకదా! చనిపోయిన మా అమ్మ గుర్తుకు వచ్చేది. రాత్రులు పెద్దగా అరిచేవాడిని. మా అమ్మ వెళ్లిపోయి హాయిగా ఉంది. మా నాయన అమ్మ ఇద్దరు ఏ రుగ్మత లేకుండా హాయిగా వెళ్లిపోయారు. ఇప్పుడు నా కడుపునిండా కత్తులు ఉన్నట్లుగా ఉండేది. అటు కదిలినా ఇటు కదిలినా విపరీతమైన నెప్పి.

నా ఆఖరి కుమారుడు నతనయేలు బెంగుళూరులో యూత్ మినిస్టరుగా పనిచేస్తున్నాడు. అతను బెంగుళూరు నుండి వచ్చి హైదరాబాద్ వెళ్దాము రా నాన్న అని నన్ను బలవంతము చేశాడు. అపోలోకి వెళ్ళి పరీక్ష చేయించుకొని వచ్చేద్దాము అక్కడ చేరవద్దులే అన్నాడు.

నాకు మొదటిసారి జాండిస్ వచ్చినప్పుడు జనవరిలో పరీక్ష చేసిన రాంబాబు దగ్గరికి సాయంకాలం 6 గంటలకు

తీసికొని వెళ్లాడు. ఆయన మూత్రం పట్టి తెమ్మన్నాడు. చీకటి పడుతుంది. నేను మూత్రంపట్టి డాక్టరు దగ్గరు తీసుకెళ్తున్నాను. డాక్టరు దూరం నుండి ఆ మూత్రం రంగు చూసి అక్కడే పెట్టు అని, నా కుమారుని లోపలికి తీసుకెళ్లి వెళ్లి మీ నాన్న రెండు రోజులకంటే ఎక్కువ బ్రతకడు, ఇంక పరీక్షలు అవసరం లేదు అని పంపించాడు. 13 సంవత్సరాలు క్రితం ఆ డాక్టరు మా నాయనను పరీక్షించి గుండె పెద్దదయింది. ఇంక రెండు నెలలకంటే ఎక్కువ బ్రతకడు అని చెప్పాడు. అలానే మా నాయన చనిపోయాడు. ఇప్పుడు నేను రెండు రోజులకంటే ఎక్కువ బ్రతకనని చెప్పాడు.

ఇంటికి వచ్చిన తర్వాత ఆ సంగతి అందరికి తెలిసి పోయింది. నేను రెండు రోజులే బ్రతుకుతానని వెంటనే నా కుమారుడు డబ్బు తేవడానికి బెంగుళూరు వెళ్ళాడు. చనిపోయే ముందు నన్ను చూడటానికి దూరప్రాంతాల నుండి బంధువులు స్నేహితులు రావటం ప్రారంభించారు. నేను ఏ మాత్రం ఆలోచించటంలేదు. భయపడలేదు, దిగులుపడలేదు.

పౌలు చరిత్ర మొదటిభాగం అపొస్తలుడు వ్రాసినప్పుడు పీఠికలో ఇలా వ్రాశాను – పౌలు చరిత్ర వ్రాయటం పొర పాటున మొదలుపెట్టాను అనిపిస్తుంది. పౌలు చరిత్ర చాలా పెద్దది. ఎంతో మంది మనుష్యులు, ప్రదేశాలు, దేశాలు వ్రాయాలి. అప్పటిదాక దేవుడు నన్ను బ్రతకనియ్యాలి అని వ్రాశాను. ఇప్పుడు మూడవభాగం తిమోతి సగం వ్రాశాను. నేను చచ్చిపోతే ఎవరు వ్రాస్తారు. ఇంతవరకు నేను ఆరు పుస్తకాలు వ్రాశాను. అటువంటి పుస్తకాలు ఏ భాషలో ఎవరూ వ్రాయలేదని గ్యారంటీగా చెప్పగలను. ఇప్పుడు తిమోతి పుస్తకం పూర్తి అయిన తర్వాత చనిపోతే బాగుండు అనుకున్నానే కాని రోగం బాగై బ్రతకాలనుకోలేదు. అయినా నా గొప్పతన మేముంది ప్రభువు నాతో వ్రాయించాడు. నువ్వు పోతే వేరొకరితో వ్రాయిస్తాడు అని అనుకొనినప్పుడు నా మనసు కుదుటపడింది. మరణాన్ని ఆహ్వానించాను.నా ప్రక్క అంతస్తుల ఇల్లు మా తమ్ముడు జోసఫ్‌ది. ఒక అంతస్తులో ఎప్పుడూ ఎవరో ఒకరు ఇద్దరు, పదిమంది, పాతికమందైనా తెల్లవాళ్లు ఉంటారు. అప్పుడు ఇద్దరు ఆడవాళ్లు. ఒకామెకు 60 సంవత్సరాలు, ఒకామెకు 40 సం॥లు. ఆమెకు స్వస్థతవరం ఉందంట. అందుకని ఇల్లు కదల్లేని రోగులవద్దకు ప్రతిరోజు ఉదయాన్నే ఇద్దరు ముగ్గురు పాస్టర్లు, స్మాట్ (మా తమ్ముని పెద్దకొడుకు) ఆమెతో వెళ్లి ప్రార్థన చేసి మధ్యాహ్నానికి ఇంటికి రావడం ప్రతిరోజు నేనున్న ఇంట్లో నుండి (మిద్దెపైన) చూస్తున్నాను. కాని ఆమెను పిలిచి ప్రార్థన చెయ్యమని అడుగలేదు. పైగా యేసుప్రభువుకు రికమండేషనా? అనుకునేవాడిని. ఆయన చిత్తమైతే బ్రతుకుతాను లేకుంటే లేదు అనుకునేవాడిని.

ఆ ఉదయం ప్రక్కింట్లో ఉన్న అమెరికా ఆమె జానెట్ 'నేను వచ్చి ప్రార్థన చేసేదా?' అని కబురు చేసింది. సంతోషంగా రండి అని కబురు చేశాను కాని ఆమె రాలేదు. సాయంకాలం కూడా రాలేదు. మరునాడు సాయంకాలం మిద్దెమీద పిట్ట గోడకి మంచం ఆనిచ్చి కూర్చుని క్రిందకు చూస్తున్నాను. ఎదురుగా మా చర్చికి మా ఇంటికి మధ్య రోడ్డు వుంది. చర్చి తలుపులు మూసి వున్నాయి. చీకటి పడుతుంది. పిట్టగోడమీద తొట్లలో పూలచెట్లు ఉన్నాయి. నేను చర్చిని చూస్తున్నాను. నాకు పెద్ద కడుపు, చెప్పలేనంత పెద్ద లివర్. అంతలో భళ్ళున చర్చి తలుపులు తెరచుకొని జానెట్ బయటికి వచ్చింది. ఆమె వెంట నలుగురు ఆడవాళ్ళు ఉన్నారు. ఆమె వాళ్లతో ఏదో మాట్లాడుతున్నది. నిన్న ఈమె వస్తానని చెప్పింది ఎందుకు రాలేదో అనుకున్నాను. ఇంతలో ఒక చిన్న పిల్లవాడు వచ్చి – 'తెల్ల దొరసాని నీకు ప్రార్థన చెయ్యటానికి వస్తుంది' అన్నాడు. 'సరే రమ్మను' అని చెప్పి ప్రక్కనే నిలబడి వున్న నా భార్యతో 'జానెట్ వస్తానంది, నువ్వు క్రిందికి వెళ్ళి, ఆమెను పైకి తీసుకునిరా' అన్నాను. నేను చర్చి వరండాలో నిలబడి వున్న జానెట్‌ని ఆ పల్లెటూరు ఆడవాళ్లని చూస్తూ ఉన్నాను. అలా చూస్తూనే ఉన్నా...అంతే – నేను లేచి ఒక ఇంట్లోకి ప్రవేశించాను. లోపల పెద్ద హాలు. మధ్య తరగతి కుటుంబీకుల ఇల్లు. బీదవారు కాదు గొప్పవారు కాదు. కుడిప్రక్కకు చూశాను. అక్కడ యేసు ప్రభువు ఉన్నాడు. (యేసుప్రభువు ఫోటో ఏదీ నేను మా యింట్లో కాని ఆఫీసులో కాని ఉంచను ..... **(సశేషం)**

శిక్షణ పొందండి ! దైవజనులు శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరిగారి శిష్యులనుగా చేయండి!!

# మరనాత వేద పాఠశాల - విశాఖ

## మరనాత విశ్వాస సమాజపు పరిచర్య

**'దైవసేవ-దేశసేవ తత్పరులైన యువతకు అద్భుత అవకాశం'**

**'వారు..వినని వానిని ఎట్లు విశ్వసించుదురు?**
**ప్రకటించువాడు లేకుండ వారెట్లు విందురు?'**
**రోమా 10:14**

జన్మ, కర్మ, పాప బంధితులు, బానిసలైన మానవాళికి యేసుక్రీస్తు యొక్క అవతారంలో విముక్తి లభ్యమైనది. ఈ గొప్ప సువార్తను ప్రజలు విశ్వసించి, పాప విమోచన, ఆత్మ రక్షణ పొందాలంటే ఈ శుభవార్తను తెలుగునాట చాటించే వారుండాలి. అందుకు సుశిక్షితులైన యువత కావాలి! లేవాలి!!

ఇటువంటి దైవసేవ చేయాలనే ఆశ, దేవుడు పిలిచాడనే నిశ్చయత మరియు ఆయన పనిపట్ల సమర్పణ గలవారికి వాక్య, సేవా తర్ఫీదు నివ్వాలనే దర్శనంతో 'మరనాత వేద పాఠశాల' 25 సంవత్సరాల క్రితం దైవదాసులు శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరి గారిచే స్థాపించబడింది.

**నిర్వహించు కోర్సు :** 1) **Diploma in Biblical Studies (D.B.S)** రెండు సంవత్సరములు (4సెమిస్టర్లు)

2) **Bachelor of Theology (B.Th)** మూడు సంవత్సరములు (6సెమిస్టర్లు)

**అర్హతలు :-** రక్షణానుభవము, సేవార్థమైన దేవుని పిలుపు, సమర్పణ, 18సం॥ పైన వయస్సు గలవారు

**వాక్యతర్ఫీదు పొందనాసక్తి గలవారు అప్లికేషన్ నిమిత్తము రూ. 50/- లు పంపి, పొంది, పూర్తిచేసి వెంటనే పంపించవలెను.**

**భోజనము, వసతి : ఉచితం; బోధనా భాష : తెలుగు**

**స్త్రీలకు ప్రత్యేక వసతి**

### ప్రత్యేకతలు

విద్యార్హతలు, వాక్యపరిజ్ఞానము, స్వదేశి, విదేశీ సేవానుభవం కల్గిన అధ్యాపకబృందం, వ్యక్తిగతశ్రద్ధ, క్రమశిక్షణ, సిద్ధాంత, ఆచరణాత్మక సబ్జక్టుల సమన్వయము

**ఏప్రియల్ 12 నుండి మే 21 వరకు 6 వారముల పాటు వేసవి తరగతులు కూడా నిర్వహించబడును.**



**అప్లికేషన్ చేరవలసిన ఆఖరు తేది :**
**2010 జూన్ 10**

**వివరములకు :**
రెవ. **శిరిపురపు సైలస్ ప్రకాష్** M.Com., M.Div. (U.S.A), డైరెక్టర్
మరనాత వేద పాఠశాల, ఎ.ఎస్.ఆర్. నగర్, సీతమ్మధార, విశాఖపట్నం-530013
సెల్ : 9848124651, 9949277334, 0891 - 2793296, 2504847

# యేసయ్యే చూచుకొనును

17 ఏప్రియల్ 2010 , శనివారం నా పెద్దకుమారుడు డానియేల్ రాజేంద్ర – వారి వివాహ వార్షికోత్సవము. ఏప్రియల్ 22న చర్చిలో ప్రార్థన కూటము పెట్టాలని అదే రోజున తన – ఆరాధన టి.వి. ఆధ్యాత్మిక కార్యక్రమములు ప్రారంభమై ఆరు సంవత్సరములు పూర్తి అవుతవని చెప్పాడు. ఆహ్వానితులకు మధ్యాహ్నం విందు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పాడు.

నా పద్నానాలుగవ నవల "సువార్తలలో యేసుకథ" ను ఆవిష్కరించాలని యోచన కలిగింది. పత్రిక ప్రింటింగ్‌కు తొలి ఆర్థిక సహాయం చేసిన నర్సరావుపేట లూథరన్ మిషన్ హైస్కూలు లెక్కల మాష్టారు శ్రీ చేబ్రోలు సాల్మన్ రాజు గారిని కుటుంబ సమేతముగా ఆహ్వానించాము. కాని 22 లాస్ట్ వర్కింగ్ డే అయినందున రావల్లపడదన్నారు.

21 సాయంకాలము నుండి నా వద్ద ఏ మాత్రం డబ్బులు లేవు. 22న ఖర్చు చాల ఉన్నది. ఇటువంటి సమయాల్లోనే నా బ్యాంక్‌లో చాల డబ్బులు ఉన్నవి అని జ్ఞాపకము చేసుకుంటాను. కాని ఆ డబ్బులు దేవుడు ఎవరి ద్వారానయినా – డ్రా చేసి ఇవ్వాలి. నేను చేయలేను కనుక 22 ఉదయం నుండి ఆయనకు ప్రార్థన చేసుకొంటున్నాను.

ఎవరయినా హన్నాకృపకు చందా కాని, నా నవలలు తీసికొన్నవారు ఇవ్వవలసిన డబ్బులు ఆన్‌లైన్‌లో వేశారేమోనని ఆలోచన – కాని సరియయిన సమాచారము లేకుండా అలా ఎ.టి.యం. వద్దకు తిరగటం కూడ అవిశ్వాసమే అవుతుంది. విశ్వాసమును కాపాడుకోవటం అంటే యేసు వైపు మాత్రమే చూడటం – స్టడ్ అనే విశ్వాసి మన అవసరాలను ఇతరులకు – ఇన్ డైరెక్టుగా తెలుపటం కూడా అవిశ్వాసమే అవుతుంది అన్నాడు. అందువలన యేసయ్యను మాత్రమే ధ్యానము ఆయన మీదనే చూపు – గడియారం గంటలు తిరిగే కొలది టెన్షన్ లేకుండా ఉండాలంటే ప్రార్థన ఒక్కటే మూలం.

ఇటువంటి పరిస్థితులలో ''మెదడుతో పనిచెయ్యటం" (వ్రాయటం) కుదరదు కనుక ప్రార్థిస్తూనే చేతి పనులు చేసికొంటున్నాను. మధ్యమధ్యలో పిల్లలు వచ్చి కుర్చీలు తెచ్చిన ఆటో బాడుగ అని పెన్స్ డబ్బులు అని అడుగుతున్నారు. నేను మనసుతో మౌనంగా ప్రార్థించు కొంటున్నాను.

ఫోన్ మ్రోగింది – సార్ నేను నెల్లూరు నుండి దానం కిషోర్‌ని మాట్లాడుతున్నాను. అమెరికా నుండి సరోజినమ్మ గారు వెయ్యిరూపాయలు మీకు పంపించారు. నిన్ననే మీ అకౌంటులో వేశాను అన్నాడు. నిండా వందనాలు చెప్పి – నతనియేలును పంపించి ఎ.టి.యం.లో డబ్బులు తెప్పించాను. చర్చిలో 11 గంటలకు ప్రారంభమయిన కార్యక్రమము ఏలోటు లేకుండా ప్రభువు ఈ విధంగా ముగించినందుకు ఆయనకు స్తోత్రములు – సరోజినమ్మగారికి వందనములు.

**27వ పేజీ తరువాయి భాగం**

అమర్చగల దేవుడు (యిర్మియా 32 : 27) మనం కేవలం పరిశుద్ధాత్మ చేత నింపబడి ఓడింపబడిన శత్రువైన సాతానుకు భయపడకుండా వాన్ని ఆత్మ పూర్ణులైన ఎదిరించాలి. ఈ రీతిగా మనం భయపడకుండా దేవున్ని నమ్మితే దేవుని మహిమను చూడగలం. నమ్మువారికి సమస్తం సాధ్యమే (యోహాను 11 : 40) (మార్కు 9 : 23) మా ఎల్షద్దాయ్ సంఘ సభ్యులు ఇంకా వేలాదిమంది అద్భుతఘడియ టి.వి. కార్యక్రమ వీక్షకులు, పత్రికాపాఠకులు నా భర్త, అంతర్జాతీయ సువార్తికులు శాంతవర్ధన్‌గారి ఆరోగ్యం నిమిత్తం ప్రపంచవ్యాప్తంగా ప్రార్థించారు. ఈ మహాద్భుతానికై నేను ప్రభుని స్తుతిస్తూ ప్రార్థించిన వారందరికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. దేవుడు మిమ్మును దీవించును గాక!

# యేసుక్రీస్తుకు - యోసేపునకు గల పోలికలు

**శ్రీమతి. ఆలూరి నిర్మలా మాత్యూస్ ఒంగోలు.**

| యేసుక్రీస్తు | యోసేపు |
|---|---|
| 1. తండ్రికి ప్రియమైన కుమారుడు. | 1. తండ్రికి ప్రియమైన కుమారుడు. |
| 2. స్వకీయులు అంగీకరించలేదు. | 2. అన్నలు అంగీకరించలేదు. |
| 3. శిష్యుడు అమ్మివేసెను. | 3. అన్నలు అమ్మివేసిరి. |
| 4. 30 వెండినాణెములకు అమ్మివేసిరి. | 4. 20 వెండి నాణెములకు అమ్మివేసిరి. |
| 5. చంపుటకు కుట్ర పన్నిరి. | 5. చంపుటకు కుట్ర పన్నిరి. |
| 6. ఎలా చంపవలెనో చర్చించిరి. | 6. ఎలా చంపవలెనో ఆలోచించిరి. |
| 7. సిలువకు అప్పగించిరి. | 7. గోతిలో పడవేసిరి. |
| 8. మరణించి సమాధి చేయబడి ఆరోహణుడాయెను. | 8. గోతిలో నుండి పైకి తీయబడెను. |
| 9. సిలువపై అపహసించిరి. | 9. అన్నలు అపహసించిరి. |
| 10. అంగీ కొరకు చీట్లు వేసిరి. | 10. అంగీని రక్తములో ముంచిరి. |
| 11. అన్య ప్రభుత్వమునకు అప్పగించిరి. | 11. మిద్యానీయులకు అప్పగించిరి. |
| 12. ఆరోహణమై పరలోకానికి వెళ్ళెను. | 12. ఐగుప్తునకు తీసికొనిపోబడెను. |
| 13. సాతాను శోధించెను. | 13. పోతీఫరు భార్య శోధించెను. |
| 14. శోధనను జయించెను. | 14. శోధనను జయించెను. |
| 15. నశించిన దానిని వెదకి రక్షించుట కొరకు ఈ లోకమునకు వచ్చెను. | 15. తనవారిని రక్షించుటకు ముందుగా ఐగుప్తునకు కొనిపోబడెను. |
| 16. మనకు స్థలము సిద్ధపరచుటకు మనకంటే ముందుగా పరలోకమునకు వెళ్ళెను. | 16. తనవారికి స్థలము, ఆహారము సిద్ధపరచుటకు ముందుగా ఐగుప్తునకు వెళ్ళెను. |
| 17. నిర్దోషి అని తెలిసి పిలాతు విడిపించక సిలువకు అప్పగించెను. | 17. పోతీఫరు నిజము తెలుసుకోకుండా జైలు శిక్షకు అప్పగించెను. |
| 18. శతాధిపతి ఈయన నిర్దోషి అని చెప్పెను. | 18. జైలు అధికారి నిర్దోషి అని గ్రహించెను. |
| 19. నేరము చేయకపోయినను సిలువ శిక్ష అనుభవించెను. | 19. నేరము చేయకపోయినను జైలు శిక్ష అనుభవించెను. |
| 20. సిలువవేయబడిన ఇరువురు దొంగలలో ఒకడు రక్షింపబడెను, ఒకడు శిక్షింపబడెను. | 20. జైలులో ఉన్న ఇద్దరు రాజు ఉద్యోగులలో ఒకడు రక్షింపబడెను, మరొకడు శిక్షింపబడెను. |
| 21. శిక్షించిన తన ప్రజలను క్షమించమని తండ్రిని వేడుకొనెను. | 21. శిక్షించిన తన అన్నల కొరకు రాజును వేడుకొనెను. |
| 22. ఆరోహణుడైన పరలోక రాజుగా తండ్రి కుడి | 22. రాజుచేత జైలు నుండి పిలిపించబడి ఐగప్తు అంతటిపై |

**తరువాయిభాగం 29 వ పేజీలో**

# సువార్తలలోని యేసు కథ



ఆ తోటమాలి అయ్యా దీని ఇంకొక సంవత్సరము వదిలేయండి. నేను చూట్టూ పాదు(త్రవ్వి ఎరువువేస్తాను. వచ్చే సంవత్సరం పంటకాస్తే మంచిదే – కాయకపోతే అప్పుడు కొట్టివేయవచ్చును అని అన్నాడు.

అంజూరపు చెట్టు ఆదాము అవ్వల కాలమునుండి మనకు కనబడుతున్నది. వారు దిగంబరులమని తెలిసికొనినప్పుడు వారు అంజూరపు ఆకులను కుట్టుకొని వాటినిధరించారు. ఏదేనుతోటలో ఎన్నో చెట్లఆకులు ఉన్నవి అయినా వారు శ్రేష్టమైన ఆకులు కట్టుకొన్నారు. హిజ్కియారాజునకు వచ్చిన 'పుండు' అతని మరణమునకు కారణమైనది. దేవుడు హిజ్కియా యొక్క ఆయుష్షు పొడగించిన తర్వాత అంజూరపు పండ్లను దంచి అపుండుమీద కట్టాలి – అప్పుడు స్వస్థత కలుగుతుంది అన్నాడు. తనరాకడకు గుర్తుగా యేసుప్రభువు అంజూరపు చెట్టురెమ్మలు మృదువై ఆకులు చిగిరించగానే వసంతకాలం దగ్గరకువస్తుందని – అదే విధంగా ఆయన రాకడ విషయంచెప్పారు.

ద్రాక్షాతోట వ్యాపారము కొరకు ఉన్నది. అందులో నాటబడిన అంజూరపుచెట్టు తన ఆహారం కొరకు తన ద్రాక్షాతోటలో నాటియున్నాడు. అంటే అంజూరపు పండ్లు ఆతోట యజమానికి ఇష్టం.

ఇశ్రాయేలు జానంగమును ఈ అంజూరపు చెట్టుతో పోల్చవచ్చును – ప్రపంచములోని అన్ని జనాంగములకు మాదిరిగా ఎన్నుకొన్నాడు. మూడు సంవత్సరాలు యేసుప్రభువు యూదా జనాంగముతో ఉన్నాడు. తన కుమారునియందు లక్షముంచనందుకు తోట యజమానియైన దేవునికి అసహనముగా ఉండినది. దీనిని నరికెయ్యమంటే తోట మాలియైన యేసుప్రభువు తండ్రిని మరియొక సంవత్సరము గడువుకొరకు బ్రతిమాలాడు. చివరికి ఇశ్రాయేలు నరికివేయబడి దాని కొమ్మలు ప్రపంచమంతా విసిరివేయబడ్డాయి. ఇలా జరుగుతుందని తెలిసి యేసుప్రభువు తను ఈలోకములో నరావధారియై యుండినప్పుడు రెండుసార్లు – కోడి తన పిల్లలను రెక్కక్రింద చేర్చుకొనినట్లు నిన్ను చేర్చుకోవాలనుకొన్నాను. కాని నీవు దానికి అంగీకరించలేదు, నీ ఇల్లు పాడవుతుంది అన్నాడు.

ఇప్పుడు ఆ ఇశ్రాయేలు అనబడే అంజూరపుచెట్టు స్థానములో యేసు తన సార్వత్రిక సంఘమును నాటాడు. మొదట యూదలోను, తర్వాత నజరేతులోను, తర్వాత కపెర్నహూములో విశ్రాంతి దినచారమును బాహాటముగా మీరిన యేసుకు దాదాపుగా సమాజమందిర బహిష్కరణే జరిగింది. పెరియలో ఇంకా అటువంటిది ఏమి జరగలేదు.

ఉదయం ఆయన యెరూషలేము దేవాలయములో పిలాతు చంపించిన గలిలయుల విషయములో ఏమి మాట్లాడలేదు. అందువలన కొందరు యేసుమీద అసహనంగా ఉన్నారు. యేసు ఇప్పుడు వారి సమాజమందిరములో వాక్యము చెప్పటానికి వచ్చాడు. ఆయన వాక్యము చెప్పుచుండగా స్త్రీల సమాజములో కూర్చుండి ఉన్న ఒకామెను గుర్తించాడు – ఆమె చాల బలహీనముగాను నడుము వంగిపోయి ఉన్నది. వాక్యము ముగించిన తర్వాత ఆమెను ప్రభువు దగ్గరకు పిలచి అమ్మ నీ అస్వస్థత నుండి స్వస్థత కలిగించాను అని అంటు ఆమె మీద తన చేతుల్ని ఉంచాడు. వెంటనే ఆమె చక్కగా నిలువబడి దేవుని స్తుతించటం ప్రారంభించింది ఇదంతా నిమిషాలలో జరిగిపోయింది.

సమాజమందిరపు అధికారికి కోపంవచ్చింది – రబ్బీల యొక్క కట్టడలను విశ్రాంతి దినచారమును మీరినందుకు యేసుమీదకూడ కోపంవచ్చింది. కాని ఏమి చెయ్యగలడు స్వస్థపడిన ఆ స్త్రీవద్దకు వెళ్ళాడు. అప్పటికే ఆ స్త్రీ చుట్టుకూడిన జనులు సంతోషముతో దేవునికి కృతజ్ఞతలు చెల్లిస్తున్నారు. సమాజమందిరపు అధికారి అందరికి వినబడేటట్లు తనస్వరము పెద్దదిచేస్తూ. ఆరు రోజులు పనిచెయ్యుటకు ఉన్నాయి – ఆ రోజుల్లో వచ్చి నయం చేయించుకోండి – విశ్రాంతి తీసుకోవలసిన రోజున కాదు అన్నాడు.

**(సశేషం)**

# ఫ్లారెన్స్ నైటింగేల్

నిరంతరం సేవా పరిమళాలు వెదజల్లే లిల్లీ నర్సుల, సిస్టర్ల హృదయ వనంలో పూసిన జాజిమల్లి ఫ్లారెన్సు నైటింగేల్.

పూర్వం మన దేశంలో నర్సు వృత్తిని బహు చులకనగా భావించేవారు. ఆ పని చేయుటకు ఎవరూ ముందుకు వచ్చేవారు కాదు, తల్లిదండ్రులు కూడా తమ కుమార్తెలను నర్సుగా వెళ్ళేందుకు ఇష్టపడేవారు కారు. కాని తరాలు గడిచే కొలది క్రమేపి నర్సింగ్‌పై మక్కువ చూపటం ఎక్కువయింది. కారణం? క్రైస్తవ మిషనరీలు సేవాభావం కలిగి ప్రారంభించిన నర్సింగ్ స్కూల్స్ వలనే. ఆ కారణం చేతనే నేడు మన దేశంలో ఎక్కడ చూచినా నర్సింగ్ స్కూల్స్, కాలేజీలు మొదలయ్యాయి. ఒక ఆసుపత్రిలో ఎంత ప్రవీణులైన డాక్టర్లున్నా అక్కడ సరైన నర్సింగ్ కేర్ (నర్సుల పరిచర్య) లేకుంటే ఏ రోగమూ బాగుకాదు. ఆపరేషన్ అయ్యాక రోగి తర్వగా కోలుకోవాలంటే, గాయం మానాలంటే నర్సింగ్ కేర్ కావాలి. సమయానికి మందులు, సూదులు, గాయాలు శుభ్రం చేయుటం, కట్లు కట్టడం ఇలాంటివి ముఖ్యం. ఇవన్నీ సక్రమంగా చేయకుంటే గాయాలు మానవు, రోగి బాగుపడదు. ఇంట్లో ఉన్న వారికే ఏవైనా పరిచర్యలు చేయాలంటే విసుక్కొంటారు. ఒకనాడు నర్సింగ్‌ను చులకనగా చూచినవారు నేడు నర్సులుగా చేరి కుల, మత భేదం లేకుండా నిష్కళంకమైన మనస్సుతో సేవా దృక్పథం కలిగి రోగులు నిండు ఆరోగ్యవంతులై వెళ్ళాలని మనసారా కోరుకొంటూ రాత్రనక, పగలనక నిస్సహాయులైన రోగులకు నిస్వార్థంతో సేవ చేస్తున్న ప్రతి ఒక్క నర్సు ఒక దేవదూతే.

వీరిని సిస్టర్స్ అని సంబోధించటం మనం గమనిస్తాము – సిస్టర్స్ – అనగా ఒక ఆసుపత్రిలో సీనియర్ నర్సు అని. అసుపత్రిలో ఒక వార్డుకు పెద్ద అని, నర్సింగ్ చదివే విద్యార్థులకు బోధించే వారిని సిస్టర్స్ అని అంటారు. నేడు నర్సులు ఉన్నత విద్య ప్రమాణాలు కలిగి నర్సింగ్ విద్యలో పి.హెచ్.డి. సంపాదిస్తున్నారు. ఆయా నర్సింగ్ కళాశాలల్లో స్కూళ్ళలో ఎంతో గౌరవ ప్రదమైన పనుల్లో ఉండటం, ఎంతో ఉన్నత ప్రమాణాలు కలిగిన నర్సింగ్ విద్యను పొందటం – వీటన్నిటి వెనుక ఎందరో సమర్పణా జీవితం కలిగినవారు ప్రజలకు సేవచేయుటమే – అలాంటి వారిలో అతి ముఖ్యమైన వ్యక్తి 1820 సంవత్సరం, మే నెల 12వ తేది జన్మించటమనేది ఒక అపురూపమైన ఘటన. ఆమె చేసిన ఘనమైన సేవా ఫలితమే నేడు మన దేశంలో వెలసిన నర్సింగ్ పాఠశాలలు, కళాశాలలు. అట్టి సేవకురాలి గురించి ఈ తరం యువతరం తెలుసుకోవాలి. అంతేకాక యావత్ ప్రపంచంలో ఉన్న ప్రతి ఒక్క నర్సుకు ఆమె ఆశాజ్యోతి, ఆదర్శప్రాయం.

శ్రీమతి ఫన్నీ, శ్రీ విలియం ఎడ్వర్డ్ నైటింగేల్ అను ధనవంతులైన దంపతులకు 1819వ సం॥లో పెద్ద కుమార్తె కలిగింది. పుట్టిన స్థలం గుర్తుగా కుమార్తెకు పార్తినోప్ అను పేరు పెట్టారు. 1820వ సం॥ మే 12వ తేది ఇటలీ దేశంలో ఫ్లారెన్సు అను పట్టణంలో రెండవ కుమార్తెగా ఆమె ఆ దంపతులకు కలిగింది. పుట్టిన పట్టణం పేరు గుర్తుగా ఫ్లారెన్స్ అని కుమార్తెకు నామకరణం చేసింది. తల్లి నైటింగేలు తమ ఇద్దరు బిడ్డలకు సమానంగా మంచి చదువు ఇవ్వాలని తలంచారు. కాని, పెద్ద కుమార్తె పార్తనోప్ చదువుపై శ్రద్ధచూపలేదు. ఫ్లారెన్స్ మటుకు ఇటలీ, ఫ్రెంచి, జర్మనీ భాషలు మాట్లాడటం నేర్చుకున్నది. చిన్నతనం నుండి పట్టుదల, కష్టపడి చదవడం, తను అనుకొన్నది సాధించే మనస్తత్వం గల వ్యక్తి. ఫ్లారెన్స్ 9 సంవత్సరముల ప్రాయంలోనే పశుపక్ష్యాదులకు పరిచర్య చేసేది. యుక్తవయస్సు వచ్చేసరికి రోగాలతో బాధ పడుతున్న తమ పొరుగువారిని దర్శించి వారికి సహాయం చేసేది. ఆమెకు 20 సంవత్సరాల వయసు వచ్చినపుడు తన తండ్రి నైటింగేలు పేరు కలుపుకొని ఫ్లారెన్స్ నైటింగేలుగా పిలువ బడుతుండేది. ఆ ప్రాయంలో ఆమె తన తల్లిదండ్రులను నర్సింగ్

నేర్చుకొంటానని, తనను ఆసుపత్రికి పంపమని అడిగింది. కాని, ఆమె తల్లిదండ్రులు ఇష్టపలేదు. ఫ్లారెన్స్ దేవునియందు భక్తి కలిగిన వ్యక్తి. "ప్రజలకు సేవ చేస్తే దేవునికి సేవ చేసినట్లే" అని నమ్మింది. ఒకసారి తన అక్కకు ఇలా చెప్పింది. "యేసుప్రభువు తన పనిని తన 30వ యేట ఎలా మొదలు పెట్టారో అలానే నేను ఆయన అడుగు జాడలలో నడుస్తాను". అలాంటి నిర్ణయం తీసుకున్నపుడు ఆమె వయస్సు 24సం॥లు తను నర్సుగా పనిచేయాలని నిశ్చయించుకొన్నది. ఫ్లారెన్స్ నైటింగేల్ నిర్ణయం అలా ఉంటే, ఆమె తల్లిదండ్రులు ఆమెకు వివాహం చేయాలని ప్రయత్నాలు చేస్తున్నారు. ఎన్నో సంబంధాలు వచ్చాయి – కాని, తనకి వివాహం జరిగితే దేవుడు తనను ఏ పనికైతే పిలిచాడో ఆ పనిచేయలేనని భావించింది. కొంతకాలం వరకు తనకు వివాహం చేయాలని ఆమె తల్లిదండ్రులు ప్రయత్నించారు కాని లాభం లేకపోయింది. తర్వాత ఆమె ఇంగ్లాండుతో సహా పలు ఖండాలలోని ముఖ్యమైన వారిని కలిసింది – మాట్లాడింది. ఫ్లారెన్స్ పొడగరి, ఆకర్షణ, నెమ్మది గలది, అంతే కాకుండా నిండైన విగ్రహం, సూక్ష్మబుద్ధి గలది. ఆమె ఫ్రాన్సు, జర్మనీ, బెల్జియం, ఇటలీ దేశాలలోని ఎన్నో ఆసుపత్రులను దర్శించింది. ఎంతోమంది నర్సులను డాక్టర్లను కలిసి, వారితో మాట్లాడి విషయం అవగాహన చేసుకొన్నది. చిట్టచివరకు మొట్టమొదట అమెరికా స్త్రీలలో వైద్యరంగంలో పట్టభద్రురాలైన డా॥ ఎలిజబెత్ బ్లేక్ వెల్ అనే ఆమె ప్రోత్సాహం ఫ్లారెన్స్‌కు లభించింది.

1851వ సం॥ తన 30వ యేట తను 3 మాసముల శిక్షణలో చేరటం జరిగింది – ఆమె కల నెరవేరింది. నర్సింగ్‌లో మంచి శిక్షణ దొరికినందుకు తృప్తి చెందింది. నర్సింగ్‌లో కష్టతరమైన పనులు చేయగలదా? అని ఆ సంస్థ నాయకుడైన ఫ్లిడ్‌నర్ సందేహించాడు. కాని, ఫ్లారెన్స్ ఎంతో చక్కగా చేయగలిగింది. ఈ శిక్షణ అనంతరం పారిస్‌లోని సిస్టర్స్ ఆఫ్ చారిటీలో పనిచేసింది. మరియు గొప్ప శస్త్ర చికిత్స నిపుణులను, వారి పనిని గమనించింది. ఆమెకు 32 సం॥లు వచ్చేసరికి ఆమె తల్లిదండ్రులు వివాహ విషయం విడిచిపెట్టి ఆమె జీవితాన్ని ఆమె నిర్ణయానికి వదిలేశారు. కాని ఫ్లారెన్స్ తండ్రి ఆమె ఖర్చులకు గాను, సంవత్సరానికి 2500 డాలర్లు ఇవ్వదలచాడు.

ఫ్లారెన్స్ నైటింగేల్ యొక్క మొదటి బాధ్యత సూపరింటెండెంటుగా నిర్వహించింది. తదుపరి కొద్ది కాలానికే ''కింగ్ కాలింగ్ హాస్పెటల్‌లో నర్స్ సూపరింటెండెంటుగా చేరారు. ఆ బాధ్యతలో ఉండగానే "క్రిమియా యుద్ధం" లో సహాయం చేయటానికి పిలుపు వచ్చినది. రష్యా, ఇంగ్లాండు, ఫ్రాన్సు, టర్కీలు యుద్ధంచేస్తున్నాయి. రష్యా, ఫ్రాన్సు తరపున యుద్ధంలో గాయపడిన వారికి సిస్టర్సు ఉన్నారు. కాని, ఇంగ్లాండు సైన్యానికి పరిచర్య చేసే శిక్షణ పొందిన నర్సులు లేరు. గాయపడి, బాధపడే వారికి సహాయపడేవారు లేరు. కాబట్టి, ఇంగ్లీషు వారు ఏదో ఒకటి చేయాలని నిర్ణయించుకొన్నారు. ఫ్లారెన్స్ నైటింగేలు ప్రజలకు సేవచేయాలి, తన దేశానికి పనిచేయాలన్న తపన ఆమెలో ఉంది. అంతేకాదు, ప్రజల కొరకు సేవ చేయటం దేవుని పిలుపు అని గ్రహించి, యుద్ధ కాలంలో సెక్రటరీగా ఉన్న గౌరవనీయులు సిడ్నీ హెర్‌బర్ట్ అనే వ్యక్తికి తను యుద్ధక్షేత్రంలో సేవ చేస్తానని వ్రాయటం జరిగింది.

ఫ్లారెన్స్ నైటింగేలు వ్రాసిన ఉత్తరం చేరకముందే శ్రీ హెర్బర్ట్ తన మనస్సులో ఫ్లారెన్స్ నైంటింగేల్ సమర్ధవంతురాలని, ఆమె గుణగుణాలను ఆమె పనితనాన్ని ఉటంకిస్తూ ఫ్లారెన్స్ నైటింగేల్‌కు ఉత్తరం వ్రాశాడు. వారి రెండు ఉత్తరాలు వారి ఏకాభిప్రాయాన్ని బలపరచిన కారణంగా ఫ్లారెన్స్ నైటింగేలు తను ఇష్టపడిన పనిలో చేరటం జరిగింది. ఇస్తాంబుల్‌గా ప్రస్తుతం పిలువబడుతున్న కాన్‌స్టాంటినోపుల్ అనే చోట మిలిటరీ ఆసుపత్రిలో తన 38 మంది నర్సుల బృందంతో సేవ మొదలైంది. ఆ ఆసుపత్రిలో కేవలం 1700 మందికే చోటుంది. కాని అప్పుడు 3000 మంది నుండి 4000 మంది రోగులు, గాయపడిన వారున్నారు. అప్పట్లో ఆసుపత్రిలో పరిస్థితి బాగుండేది కాదు, మరుగుదొడ్లు, సరైన ఆరోగ్య పరిస్థితులు ఉండేవికావు. రోగులకు కావాల్సిన ప్రత్యేకమైన బట్టలు లేవు.

**(సశేషం)**

# మార్గదర్శి

బి.ఎ. విజయం, బేస్తవారపేట.

అప్పటి కర్నూలు జిల్లాలోని గిద్దలూరు పట్టణముకు నైరుతి దిశగా ఉన్న ఒక చిన్న గ్రామం పేరు క్రొత్తకోట. ఈ గ్రామంలో బొప్పూరి బాలయ్య అనే ఒక సామాన్య రైతు జీవించేవాడు. ఆయనకు కలిగియున్న కొద్దిపాటి మెట్టపొలాన్ని సేద్యం చేసుకుంటు జీవించేవాడు. ఆయనకు ఐదుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు, పెద్ద కుమారుని పేరు సమూయేలు. ఆ రోజుల్లో చదువుకోటానికి పాఠశాలలు దగ్గరలో ఉండేవి కావు. ఒకవేళ దూరంగా ఎక్కడైనా ఉన్నా దళిత క్రైస్తవులకు అనుకూల పరిస్థితులు ఉండేవి కావు. అయినప్పటికి ఎలాగైనా తన పెద్ద కుమారుడు సమూయేలును చదివించి దేవుని సేవకు అంకితం చేయాలనే ఆశ, ఆలోచన బొప్పూరి బాలయ్యగారిలో దినదినానికి ఎక్కువగుచున్నదే గాని సమసి పోవటం లేదు. ఫలితంగా సమూయేలును దూరప్రాంతాలకు అంటే ఒంగోలులోని అమెరికా బాప్టిస్టు మిషన్ బాయిస్ స్కూలులో చేర్చి పంపించి ఎలాగో ఫోర్తు ఫారం పూర్తిచేయించాడు. ఇక మిగిలింది వేదాంత విద్య. అందుకే సమూయేలును రామాయపట్నం బాప్టిస్టు సెమినెరిలో చేర్పించాలనే ఆలోచనలో ఉన్నారు.

కాని ఆ రోజుల్లో క్రొత్తకోట గ్రామం నుండి రామాయపట్నం వెళ్ళాలంటే చాలా ప్రయాసతో కూడిన పని, ప్రయాణ సౌకర్యాలు లేవు. సుమారు 200 కి.లో మీటర్ల దూరం కాలి నడకతో వెళ్ళాలి. వేకువనే క్రొత్తకోట నుండి బయలుదేరి నడచి సాయంత్రానికి కనిగిరి కొండ దిగి అక్కడ ఉన్న సత్రాలలో ఆ రాత్రికి ఆగి మళ్ళీ మరుసటి ఉదయాన్నే బయలుదేరి నడుస్తూ పొదిలి మీదగా మూసీ నదిని దాటి రాత్రికి ఒంగోలు రైల్వే స్టేషన్ చేరుకొని పాసింజరు రైలు ఎప్పుడు వస్తే అప్పుడు ఎక్కి తెట్టు స్టేషన్‌లో దిగి మళ్ళీ ఐదు కి.లో మీటర్ల దూరం నడచి రామాయపట్నం చేరాలి. ఇది చాలా శ్రమతో కూడిన పని పైగా అప్పటికి సమూయేలు వయస్సు కేవలం ఇరవై సంవత్సరములు మాత్రమే ఆ వయస్సులో ఇంత శ్రమను భరించగలడా? అనే ఆలోచనలతో బొప్పూరి బాలయ్యగారు హతాశుడయ్యాడు. ఇవన్నీ జరిగే పనులు కావు అనే ఆలోచన ఆయనను బాగా కృంగదీసింది. వీటన్నింటితో పాటు ఆరు నెలలకో, సంవత్సరానికో ఒకసారి ఇచ్చే సెలవుకు మాత్రమే కుమారున్ని చూడటానికి వీలవుతుందే తప్ప మధ్యలో వీలుకాదు అనే విషయం తల్లికి కూడా అంత ఆమోదయోగ్యంగా లేదు. వెరశి సమూయేలు గారి వేదాంత విద్యాభ్యాసం తాత్కాలికంగా అటకెక్కింది.

అయితే దేవుని కార్యములు ఆశ్చర్యకరమైనవి అవి మానవులకు గోచరము కావు అనేదానికి సమూయేలుగారు జీవితం ఒక సజీవసాక్ష్యం. బొప్పూరి బాలయ్యగారు తన కుమారుడు సమూయేలును వేదాంత విద్యకు పంపలేకపోయినందుకు వ్యసనపడుతూ ఉన్నాడనే విషయం తెలిసిన అప్పటి అమెరికన్ మిషనెరి రెవ. డా॥ జాన్‌న్యూకోంబు డి.డి. దొరగారు వెంటనే క్రొత్తకోటకు కబురు పంపించి బొప్పూరి బాలయ్యగారిని, సమూయేలుగారిని బేస్తవారిపేటలోని ఆయన బంగ్లాకు పిలిపించి వారితో మాట్లాడి ధైర్యపరచి సమూయేలుతో పాటు మరో ఇద్దరిని జతచేసి రామాయపట్నం వేదాంత పాఠశాలకు పంపుటకు సిద్ధపర్చారు. శ్రీ బొప్పూరి బాలయ్యగారి మనసులోని చిరకాల కోరికను అనుకోని విధంగా భగవంతుడు తీరుస్తున్నందుకు ఆయన హృదయం కృతజ్ఞతలతో కూడిన ఆనందంతో నిండిపోయింది. ఈ విషయాన్ని తన బంధువులకు తెలుపుతూ సంతోషించాడు. తన కుమారుడు సమూయేలును చివరిక్షణం వరకు దేవుని సేవలో కొనసాగించాలని ఆనాడే నిర్ణయించుకున్నాడు శ్రీ బొప్పూరి బాలయ్య.

అనుకున్న విధంగానే 1909 సంవత్సరము మిగతా వారందరితో పాటు బొప్పూరి సమూయేలు కూడా రామాయపట్నం వేదాంత పాఠశాలలో విద్యార్థిగా చేరాడు. అప్పటికే చేరిన విద్యార్థులలో చాలా మందికి సమూయేలు

అనే పేర్లు ఉండటం వలన వారందరిని వేరువేరుగా గుర్తించుటకు వీలగునట్లుగా వారి పేర్లకు అదనంగా ఒక్కో ఇంగ్లీషు అక్షరాన్ని కలిపారట. ఫలితంగా శ్రీ బొప్పూరి సమూయేలు పేరు బి.యం. సమూయేలుగా పిలువ బడిందంట. అదే పేరుతో 1909 సంవత్సరము నుండి రామాయపట్నం వేదాంత పాఠశాలలో తర్ఫీదు నొందిన బొప్పూరి సమూయేలుగారు "సమూయేలు ది స్టార్ స్టూడెంట్ ఆఫ్ సెమినెరి" అనే డి. ఆర్. డబల్యూ. బి. బిగ్స్ దొరగారి ప్రశంశలతో 1912 సం॥ వేదాంత విద్యను విజయవంతంగా పూర్తి చేశారు. ఆ తరువాత అభిషేకింపబడి రెవ. బి.యం. సమూయేలు అనే పేరుతో బాప్టిస్టు పొల సమాజములన్నింటిలోను గొప్ప సేవకునిగా, మంచి ప్రసంగీకుడుగా గుర్తింపు పొందారు.

రెవ. బి.యం. సమూయేలు గారిని గురించి వినిన అప్పటి అద్దంకి బాప్టిస్టు పాస్టరుగారైన రెవ. ఇండ్ల ఫిలిప్పుగారు తన ఏకైక కూతురు దీవెనమ్మను ఇచ్చి 1914 సం॥ ఏప్రిల్ నెల 17వ తేది. రెవ. బి.యం. సమూయేలు గారితో వివాహం జరిగించినారు. పిమ్మట అనగా 1917 సం॥ అప్పటి కర్నూలు జిల్లా కంబం పొలసమాజము నందలి బేస్తవారపేట గ్రామం. ఎ.బి.యం. మిషన్ కాంపౌండులోని ఎ.బి.యం. పీల్డు చర్చికి కాపరిగా సేవ ప్రారంభించారు. ఈ బేస్తవారపేట చర్చికి ఒక ప్రాధాన్యత కలదు. 1876 – 1880 సంవత్సరాల మధ్యకాలంలో ఆంధ్ర ప్రాంతంలో గొప్ప కరువు ఒకటి సంభవించింది. దాతనామ సంవత్సరంలో వచ్చిన కరువు గనుక ఆ కరువు దాత కరువుగా గుర్తింపు పొందింది. పేద తెలుగు ప్రజలను కరువులో ఆదుకోవాలనే తలంపుతో అప్పటి మిషనెరి రెవ. క్లౌ గొరగారు మద్రాసు నుండి విజయవాడ వరకు త్రవ్వుచున్న బకింగ్‌హాము కాలువను ఐదు మైళ్ళదూరం త్రవ్వించే బాధ్యత తీసికొని కాలువ పనులు చేయిస్తూ పేద బాప్టిస్టు క్రైస్తవులతోపాటు ఇతరులకు ఎందరికో మేలుచేసి ఆదుకున్నాడు. అలాగే 1880 – 1884 సంవత్సరముల మధ్యకాలంలో కరువు పనులలో భాగంగా మార్కాపురం – గిద్దలూరు మధ్య క్రొత్తరైలు మార్గం పనులు జరుగుచుండగా అప్పటి కంబం పొల సమాజంలో మిషనెరిగా పనిచేస్తున్న రెవ. జాన్ న్యూకోంబు డి.డి. గారు కూడ రైలు మార్గ నిర్మాణంలో కొంత బాధ్యత తీసికొని, ఎక్కువగా చుట్టు ప్రక్కల గ్రామాలోని బాప్టిస్టు క్రైస్తవులను కూలీలుగా పనిచేయించి రైలు మార్గం నిర్మాణం పూర్తిచేశారట. ఆ పనుల్లో పేద క్రైస్తవుల శ్రమ వలన వచ్చిన ఆదాయాన్ని పేద క్రైస్తవులందరికి సమానంగా పంచి ఇవ్వవలెనని ప్రయత్నించిన దొరగారితో ఆ పేద క్రైస్తవులు కలసి అయ్యా ఈ ప్రాంతంలో ఎటు చూచిన 50 మైళ్ళ దూరంలో మాకు గుడి లేదు. కనుక తమరే మాయందు దయవుంచి ఆ డబ్బుతో ఇంకా చాలకపోతే తమరే సహాయం చేసి మేము ప్రార్ధనలు జరిగించుకొనుటకు వీలుగా బేస్తవారపేట ఎ.బి.యం. కాంపౌండులో మాకు ఒక చర్చి కట్టించమని ప్రాధేయపడ్డారట. వారి మంచి మనసుకు దేవుని యందు వారికి ఉన్న భక్తి శ్రద్ధలకు ముగ్దుడైన దొరగారు 1886వ. సంవత్సరం బేస్తవారపేట ఎ.బి.యం. కాంపౌండులో ఒక చర్చిని కట్టించి స్థానికులకు ఆనందం కలుగులాగున, వారు పడిన శ్రమ, చేసిన కృషి కలకాలం గుర్తు ఉండేలాగున ఆ మందిరానికి "ఎ.బి.యం. ఫీల్డు చర్చి" అని నామకరణం చేశారు. ఫీల్డు అనే మాట విన్నప్పుడు కంబం పొల సమాజంలోని అన్ని గ్రామాలలో నివశిస్తున్న బాప్టిస్టు క్రైస్తవులందరి కృషి, శ్రమ, వారు చేసిన త్యాగము తరతరరాలు చేరిగిపోని గుర్తుగా ఉంటుందని దొరగారి ఆశయం. ఆ తరము వారైన పేద బాప్టిస్టు క్రైస్తవులు శ్రమించి నేటి తరము వారికి ప్రేమతో అందించిన అపూర్వ కానుకే ఈ ఎ.బి.యం. ఫీల్డు చర్చి. ఈ చరిత్రను గుర్తెరిగి మన పూర్వీకులు చేసిన త్యాగానికి వారికి శాశ్వితంగా ఋణపడి ఉందాం. ఈ ఫీల్డు చర్చినందే రెవ. బి.యం. సమూయేలు గారు కాపరిగా 1917 సం॥ నుండి సేవ ప్రారంభించారు.

ముసాఫిరీ అనే పేరున ప్రతి సోమవారం ఉదయం బేస్తవారపేట నుండి బయలుదేరి కంబం ఫీల్డులోని అన్ని సంఘాలను గ్రామాలకు నడచి వెళ్ళి వారిని దర్శిస్తూ. బోధిస్తూ వారి కొరకు ప్రార్ధనలు చేస్తూ తిరిగి శుక్రవారం రాత్రికి ఇంటికి (బేస్తవారపేటకు) చేరుకునేవారు.?

**(సశేషం)**

# ప్రయాణంలో ఓ మజిలి

2010 జనవరి నెల పత్రికలో "నా నుదుట ఓ రక్తపు బొట్టు పడింది" అనిన సాక్షము చదివి – నెల్లూరు నుండి శ్రీమతి మెర్సీ ఇశ్రాయేలు దానంగారు నాకు ఫోను చేసి – జనవరి నెల పత్రికలో "నా నుదుట ఓ రక్తపు బొట్టు పడింది" అనిన సాక్షము ఇచ్చిన అన్నామణి గారి ఫోన్ నెంబరు కాని, అడ్రసు కాని నాకు పంపిస్తారా! అని అడిగారు. అన్నామణి గారి సాక్షము 2005లో మొదటిసారి ప్రచురించాము. ఇప్పుడు దైవ ప్రేరణ వల్ల మరలా ప్రచురించాము. అంటే ఇప్పటికి అయిదు సంవత్సరాల క్రితం ఒంగోలుకు ఆరు మైళ్ళ దూరంలో కరవది గ్రామంలో నివశిస్తున్న అన్నామణి గారిని చూసాను. మరలా ఆమెను నేను చూడలేదు. కనుక నేను కరవది వెళ్ళిరావలసినదే రేపు వెళ్తాను అని ఫోనులో మెర్సిగారికి చెప్పాను.

పనుల భారము వలన మరునాడు రెండు రోజులు గడచిపోయాయి. మరలా మెర్సీగారు ఫోను చేసారు. ఇక కరవది తప్పకుండా వెళ్ళాలి అనుకున్నాను. కరువది పాసింజరు రైలుకు వెళ్ళితే మరలా పాసింజరు రైలులోనే ఒంగోలు రావాలి. కాని రైళ్ళు వెంట వెంటనే ఉండవు బస్సులో రావాలంటే చాల దూరం నడవాలి. ఎలాగయినా! ఒకపూట పని – కాని కరవది వెళ్ళాలి.

1950 దశకములో గద్దల కోటయ్య మాష్టారు ఆయన భార్య మాణిక్యమ్మగారు దైవ భక్తిగల ఏడుగురు ఆడపిల్లల కుటుంబము, పై సాక్షములో మాణిక్యమ్మ గారి మంచితనము ఇతరుల యెడల దైవప్రేమను గురించి విన్నాము. ఆ ఏడుగురు ఆడపిల్లలలో శాంతి కుమారి ఆరవ సంతానము. చిన్నతము నుండి ప్రభువు సేవకు సమర్పించుకొని వివాహము చేసుకొనకుండా! టీచరుగానే రిటైరై ఇప్పుడు పూర్తికాలము ప్రభువు సేవలో సంఘమును కట్టి నడిపిస్తున్నారు. ఒంగోలు రైల్లో ఓ గంట కూర్చున్న తర్వాత ఆ బండి కదలి కరవది వైపుకు సాగి 8 నిమిషాలలో కరవదిలో నన్ను వదలింది. మధ్యాహ్నం 3 గంటలు ఎండ విపరీతముగా ఉంది. రైలు పట్టాలు దాటి క్రైస్తవ పాలెం వైపుగా నడచాను. శాంత కుమారిగారు ఇంట్లోనే ఉన్నారు. నేను వచ్చిన పని చెప్పాను – అయితే "అన్నామణి" గారు 2 సంవత్సరముల క్రితం ప్రభువు సన్నిధి చేరారని చెప్పారు.

ఇంత దూరం వచ్చింది – నెల్లూరులో మెర్సి ఇశ్రాయేలు దానంగారి కోరిక మేరకు అయినందున మెర్సిగారికి ఈ సంగతి ఫోనులో చెప్పాను. శాంత కుమారిని 8 సంవత్సరాల బాలికగా నేనెరుగుదును – ఇప్పుడు ప్రభువు సేవ కొరకు జీవితమును సమర్పించుకొనిన సేవకురాలిగా చూడటం ప్రభువు ఏర్పాటు – ఆయన ప్రణాళిక – చాల సేపు సేవకార్య క్రమములను గురించి మాట్లాడుకొనిన తర్వాత వారి ఆతిధ్యము తీసికొని ప్రార్థన చేసి తర్వాత శాంత కుమారిగారు ఇప్పుడు మీరు కారులో ఒంగోలు వెళ్ళవచ్చును అన్నారు. ఎలా అని నేను రోడ్డు వైపు చూసాను.

తెల్లని "టోయోటా" కారు ఇంటి ముందుకు వచ్చి ఆగింది. శాంత కుమారిగారు డ్రైవర్‌తో నన్ను ఒంగోలు తీసికొని వెళ్ళమన్నారు. శాంతకుమారిగారి అన్న కుమారుడు తన బంధువుల వద్ద పని ఉండి కరవది వచ్చాడు.

నేను కారు దగ్గరకు వచ్చినప్పుడు అది చాల పెద్ద కారు ఎ.సి. ఆన్ చేసి ఉన్నది. డ్రైవర్‌గారు చాల మర్యాదగా లోనికి ఆహ్వానించాడు. అదే సమయములో పెద్దసుడిగాలి విపరితముగా లేచింది. బయట ఉన్నా ఒక వేళ నేను బస్ కొరకు నడచివేళ్తున్న – ఆ దుమ్ములో మునిగి పోయి ఉండేవాడిని ఆయన సేవార్థమై రకరకాల ఊర్లల్లో ఒంటరిగా తిరుగుతుంటే ప్రభువు కృప నన్నావరించి ఏ విధంగా నన్ను కాపాడుతున్నాడో నేను అనుభవించాను.

కారు ఒంగోలు వైపుగా దూసుకొని వెళ్తుంటే బయట భయంకరమైన వాతావరణమును ఎ.సి.లో కూర్చుని గమనించాను. నా కొరకు కారు సిద్ధముచేసిన నా ప్రభువుకు నేనేమి చేస్తే – ఎన్ని చేస్తే ఆ ఋణం తీర్చుకోగలను. ఆయన మీద ఆధారపడి జీవించే వ్యక్తి ఎంత బలహీనుడైనా, బలవంతుడైన సృష్టికర్త రెక్కల క్రింద ఎంత సురక్షితముగా జీవించగలడో తెలుసుకున్నాను.

సాక్ష్యము

# దేవుడు నా భర్తను 3వ సారి బ్రతికించారు

శ్రీమతి నిర్మలా శాంతవర్ధన్ - గుంటూరు.

నా భర్త డా॥ శాంతవర్ధన్‌గారికి ఫిబ్రవరి నెల ఆల్ నైట్ ప్రేయర్ రోజు అకస్మాత్తుగా అస్వస్థత సంభవించింది. దాదాపు 24 గంటలు ప్రతిరోజు ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పరిచర్యలో ఉంటూ పలు దేశాలు, దూర, దూరప్రాంతాలు పయనించి పరిచర్య చేసే మా ఆయన మూత్రపిండాలు (kidneys) అకస్మాత్తుగా పనిచేయడం మానేసాయి. అయినా హాస్పిటల్‌కు రానని ఆయన భీష్మించుకొని కూర్చున్నప్పుడు యింటికే వైద్యులు వచ్చి చికిత్స చేసినా ప్రయోజనం లేకపోవడంతో గుంటూరు లోని ఒక ప్రవేటు hospital లో చేర్చడం జరిగింది. అక్కడ కూడా semi - comatic conditions లో వారేమి మాట్లాడుతున్నారో అర్ధంకాని స్థితిలో వారిని అంబులెన్సులో హైదరాబాద్ గ్లోబల్ హాస్పిటల్‌కు తరలించడం జరిగింది.

నాకు, నా పిల్లలకు వారు చనిపోతారని ఎంత మాత్రం అనిపించలేదు. ఎందుకంటే 2005లో వారి గుండె 9 ని॥ఆగిపోయినప్పుడు ప్రభువు వారిని బ్రతికించి లేపి నీకు దీర్ఘాయువు ఇస్తున్నానని ప్రకటించాడు. కాని ఇప్పుడు కిడ్నీలు రెండు పనిచేయక పోవడంతో యూరిన్ స్థంభించిపోయి కడుపులో శ్వాసకోశాల్లో, కాళ్ళుచేతుల్లో, మొఖంలో నీరు నిండిపోయి బహు ప్రమాదస్థితిలో వారు పడిపోయారు. మొత్తం 15 సార్లు డయాలసిస్ చేసినప్పటికి కూడా వారిలో మార్పులేదు, కిడ్నీలు పనిచేయడంలేదు. 4 రోజులు మూత్రం ఒక చుక్క కూడా రాలేదు.

దాంతో వైద్యులు కడుపులో రంధ్రం చేసి ఒక ట్యూబ్ ద్వారా మూత్రం బయటికొచ్చే ఏర్పాటు చేస్తామని జీవితాంతం ప్రతిరోజు కడుపుకు అమర్చబడి బయటి సంచిలోనికి వచ్చే మూత్రాన్ని శుద్ధి చేసుకుంటూ బ్రతకాలని చెప్పారు. అలా చేయడానికి వారు సిద్ధపడిపోయారు కూడా. అది వేస్తే వారు దూర దూరప్రాంతాలకు సభలకు ఎలా వెళ్ళగలరు? నేనెంతో దుఃఖముతో ప్రభుని సన్నిధిలో రాత్రింబవళ్ళు కంటి మీద కునుకు లేకుండా ప్రభుని సన్నిధిలో గోజాడుతూ ప్రార్థించాను. కాని chief doctor naik గారు మాత్రం మిగిలిన వైద్యులను వారించి 3,4 రోజులు కనిపెడ్దామని చెప్పి శాంతవర్ధన్‌గారితో ఎంతో ప్రేమతో మీరు మీ శిష్యులకు ఎన్ని కష్టాల్లో వున్నా be positive అని చెప్తారు కదా! అలాగే మీరు కూడా positive గా ఉండండి అని చెప్పారు.

ఒకరాత్రి నేను బహు తీవ్రంగా ప్రార్థిస్తున్నప్పుడు ప్రభువు నాకొక "రేమా" వాగ్దాన వాక్కును యెషయా 49 : 19 – 20 వచనాల నుండి దయచేశాడు. దాని సారాంశం. నేను ఎడారులలో నదులను పారజేస్తానని ఒక్క చుక్క మూత్రం కూడా రాని గడ్డు పరిస్థితుల్లో ఈ వాగ్ధానం నన్నెంతగానో ఆశ్చర్యపరచింది. వెంటనే ప్రభువిచ్చిన ఈ రేమా వాక్కును గూర్చి అమెరికాలో ఉన్న మా కూతురు మెర్లిన్ మమతా స్లైవెస్కీతో పంచుకొని ఇద్దరం కలిసి ఫోన్లోనే ఏకీభవించి ప్రార్థించాం (మత్తయి 18 : 18 –19) తర్వాత మెలకువ లోనికి వచ్చిన నా భర్తతో ఈ విషయం చెప్పి మేము కూడా ఏకీభవించి ప్రార్థించగానే, ఆ ఉదయానికల్లా బహు విచిత్రంగా, పూర్తిగా ఫెయిలైపోయిన శాంతవర్ధన్‌గారి రెండు కిడ్నీలు తిరిగి ఆశ్చర్యకరంగా పనిచేయడం మొదలుపెట్టి ఒకేరోజు దాదాపు 2 లీటర్ల మూత్రం బయటికొచ్చింది. ఇది దేవుడు చేసిన గొప్ప మేలు అదే రీతిగా ప్రతిరోజు ఆ వారమంతా దాదాపు 2 లీటర్ల మూత్రం బయటికి రావడం వలన లోపల ఊపిరితిత్తులో, ఇతర అవయవాల్లో పేరుకుపోయిన విషతుల్యమైన నీళ్ళు దేవుని మహా కృపచేత బయటికినెట్టి వేయబడ్డాయి. నా భర్త నీ రీతిగా దేవుడు అత్యద్భుతంగా 3వ మారు మరణం నుండి తప్పించాడు. యెహోవాకు అసాధ్యమైంది ఏది కూడా లేదు. నీవు ఆయనను, ఆయన వాక్యాన్ని నమ్మాలి అంతే (ఆది 8:14) ఆయన సర్వశరీరులకు దేవుడు, ఆత్మలకే కాదు. చెడిపోయిన అవయవాలు తీసివేసి నూతన అవయవాలు

**తరువాయిభాగం 19 వ పేజిలో**

సాక్ష్యము

2

# నన్ను తృణీకరించువారు

జీవిస్తున్న మానవుని గుండె వాని పిడికిలి సైజులో ఉండి అవిశ్రాంతముగా - లబ్ డబ్ - అంటు కొట్టుకుంటూనే ఉంటుంది. అలా కొట్టుకోవటం ఆపేస్తే ఇక మానవుడు మట్టిముద్ద అయిపోతాడు.

అయితే ఈలోకంలో ఎవరో ఒకడు ఏదో దేశంలో లేచి ప్రపంచమంతా పేరు సంపాదించుకోవటానికి కారణం ఏమిటి? వారితో సన్నిహిత సాంగత్యము కలిగిన వారినడిగితే – ఏమిలేదు అసలు ఇప్పుడు ఉన్న వెధవలందరికంటే వెధవ అంటారు. అటువంటి వారిని దేవుడు ఎందుకు పేరు ప్రతిష్టలు ఎలా ఇస్తాడు?

విశ్వాసానికి పరాకాష్టం అబ్రాహాము - తన కుమారుని దహనబలిగా అర్పించాడు. అయినా అతను అబద్ధాలాడాడు, చాలాసార్లు మనుష్యులకు భయపడ్డాడు.

దావీదు ఊరియా భార్యతో చేసిన పాపంకంటే ఊరియాని అన్యాయంగా చంపించటం ఘోరము కదా! అయినా అతను దేవుని చిత్తాన్ని స్పష్టంగా నెరవేర్చాడు. ఆయన చిత్తానుసారుడయ్యాడు.

1769 ఆగష్టు 15వ తేదిన ఒక పేద ఇంటిలో జన్మించిన నెపోలియన్‌కి అంత గొప్ప పేరు ప్రతిష్టలు ఎలా కలిగాయి. ఆ సంగతితో దేవునికి సంబంధము లేదా! దేవునితో సంబంధం లేనిది, ఆయన చిత్తము లేకుండా ఈ ప్రపంచమే కాదు, ఈ సృష్టిలో కూడా ఏమి జరగదు.

నెపోలియన్ చరిత్ర ప్రక్కన పెడితే నెపోలియన్ ద్వారా జరిగిన దైవ ఘటన గొప్పది! బైబిలు గ్రంధము జర్మనీలో మొదట ప్రింటు అయిన తర్వాత అప్పటి వరకు రోమన్‌క్యాథలిక్ మత గురువుల గుప్పిట్లో దాచిన బైబిలు వ్రాత ప్రతులు ప్రింటింగ్ అయి మనుష్యులందరి చేతులలోనికి వచ్చినవి. అయితే బైబిలు చదివి అందులోని సంఘటనలు, సందర్భాలు – నిరూపించబడటానికి ఏమీ రుజువులు లేవు.

1798 మే నెలలో ఐగుప్తు మీద దండయాత్ర చేసిన నెపోలియన్ తన సైనికుల చేతికి గడ్డపారలు, పారలు ఇచ్చాడు. ఆ త్రవ్వకాలలో మొదటిసారిగా బైబిలు యదార్ధము అని నిరూపించబడినది. బైబిలు సత్యాలకోసం త్రవ్వకాలు ప్రారంభమయి నేటికిని కొనసాగుతున్నాయి. కూలిపోయిన యెరికోగోడలు పాతనిబంధన కాలములలోని చాలా వ్రాతపలకలు మొదలైనవి లభించాయి.

ఈ సందర్భములో బైబిలు గ్రంధములో ఒక మాట పొరపాటున వ్రాయాబడినదే కాని యాదార్ధము కాదు అని ప్రజలందరు మరియు విశ్వాసులు కూడా నమ్మారు. అదేమంటే యెషయా గ్రంధము 52:4 వచనం “తండ్రియైన యెహోవా అనుకొనుచున్నదేమనగా – తాత్కాలిక నివాసము చేయుటకై పూర్వకాలమున నా జనులు ఐగుప్తునకు పోయిరి” మరియు అష్షూరు నిర్నిమిత్తముగా వారిని బాధపరచెను.

యాకోబు సంతానమైన ఇశ్రాయేలీయులు కరువు వచ్చినందున తాత్కాలిక నివాసము కొరకు ఐగుప్తు వెళ్ళితే సిరియాదేశస్తుడు కాని నినెవె దేశస్తుడు కాని అష్షూరు వారిని ఐగుప్తులోనే ఎలా బాధపరుస్తాడు. ఇశ్రాయేలీయులను బాధపరచినవాడు రెండవ రామసెస్. ఇతని తండ్రి సేతు.

1880 తర్వాత “ఈజిప్టు”లో జరిగిన త్రవ్వకాలలో ఒక అపురూపమైన అందమైన స్త్రీ రాతి విగ్రహం బయటపడినది. ఆమె సేతు రాజు భార్య – అంటే రామ్‌సెస్ యొక్క తల్లి. అయితే ఆమె ఐగుప్తీయురాలు కాదు అని తేల్చారు. ఆమె అష్షూరీయురాలు.

ఐగుప్తు దేశపు రాజు అష్షూరు దేశపు స్త్రీని పెండ్లి చేసుకొన్నాడు. వారి అందము ఎటువంటిదంటే అష్షూరు దేశస్తురాలైన లేక వారికి సంబంధించిన స్త్రీ అయిన శారా 89 సంవత్సరముల వయస్సులోను అందమైనది కనుకనే ఐగుప్తు రాజు ఆమెను తనఇంట చేర్చుకొన్నాడు. ఆమె కోడలయిన రిబ్కా – రిబ్కా కోడలైన రాహేలు వారందరు ప్రపంచ సుందరులు. రాహేలుకు పుట్టిన యోసేపు యొక్క అందము రాజదేహసంరక్షకుల అధిపతి భార్యను మోహింప జేసినది.

కనుక ఇశ్రాయేలీయులను బాధించిన రామసెస్ అష్షూరీయురాలికి పుట్టిన అష్షూరు, ఈ విధముగా నెపోలీయన్‌చే ప్రారంభమయిన ఐగుప్తు త్రవ్వకాలు బైబిలు

యొక్క జ్ఞానాన్ని చాటి చెప్పుచున్నవి. ఇప్పుడు **ఐగుప్తులో తాత్కాలిక నివాసమునకు వెళ్ళిన ఇశ్రాయేలీయులను అష్షూరు బాధించెను** అని వ్రాయబడిన మాట యథార్థము అని నిరూపించబడింది.

ఏది ఏమైనా సామాన్య సిపాయిగా జీవితము ప్రారంభించి ఫ్రాన్స్ దేశపు చక్రవర్తిగా (1804-1815) ఉండి ప్రపంచమును గడగడలాడించిన నెపోలియన్ తన 51వ సం॥లో బ్రిటీష్ వారి బంధీగా సౌత్ అట్లాంటిక్ సముద్రములోని ఒక రాళ్ళద్వీపములో బహు విషాదములో మరణించాడు.

**20 వ పేజి తరువాయి భాగం**

| | |
|---|---|
| పార్శ్వమున కూర్చొనెను. | అధికారిగా నియమింపబడెను. |
| 23. తన ప్రియులను ఎదుర్కొనుటకు మధ్యాకాశమునకు వచ్చును. | 23. తన ప్రియులను ఎదుర్కొనుటకు గోషెనుకు వచ్చెను. |
| 24. అతి శ్రేష్ఠమైన పరలోకరాజ్యం తన వారికి అనుగ్రహించును. | 24. ఐగుప్తులోని శ్రేష్ఠమైన గోషెను ప్రాంతం తనవారికి ఇప్పించెను. |
| 25. లోకానికి జీవాహారము అనుగ్రహించి రక్షించెను. | 25. కరువులో ప్రజలకు ధాన్యము పంచిపెట్టి రక్షించెను. |
| 26. యేసుక్రీస్తు నిజమైన ద్రాక్షావల్లి | 26. యోసేపు ఫలించెడి కొమ్మ. |
| 27. నాలో పాపమున్నదని మీలో ఎవడు చూపించును అని సవాలు చేసిన పరిశుద్ధుడు. | 27. ఎలాంటి పాపము అంటకుండా జీవించిన నీతిమంతుడు. |

ప్రియమైన వారలారా! పాతనిబంధనలో యోసేపు ఎన్నో విధాలుగా క్రీస్తుని పోలి పరిశుద్ధముగా జీవించినట్లు మనము చదివి గ్రహించాము. క్రొత్తనిబంధనలో పౌలు కూడ (1కొరింథి11:1) నేను క్రీస్తును పోలి నడచుకొనుచున్న ప్రకారము మీరును నన్ను పోలి నడుచుకొనుడి అని చెప్పియున్నాడు. కనుక మనము కూడ యోసేపు, పౌలు వలె క్రీస్తును పోలి నడుచుకొనుటకు తీర్మానించుకొందుము. దేవుడు అట్టి కృప అనుగ్రహించును గాక ఆమేన్!!!

**(సమాప్తం)**




# ఎస్.యం.ఎస్. (వాయిస్/టెక్ట్స్) పరిచర్య



**ఎవరైనా ప్రతిరోజు దేవుని వాక్యము (టెక్ట్స్) ఉచితంగా పొందగోరినచో లేదా మీ ప్రియులకు పంప గోరినచో**

**99 0 88 22 365 ( days )**

**నెంబరును సంప్రదించగలరు.**

ప్రతిరోజు 'హన్నాకృప' పాఠకులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు దేవుని వాక్యము SMS చేయుటకు సహకారము అందించుచున్న వారందరికి వందనములు. ఈ పరిచర్య ద్వారా ఎంతోమంది ఆత్మీయ మేలులు పొందుచున్నందుకు దేవునికి స్తోత్రములు.

# మధ్యప్రదేశ్‌లో క్రైస్తవులపై దాడి

ఏప్రిల్ 19, మధ్యప్రదేశ్ :- మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని బెతుల్ జిల్లాలోని మారుమూల ప్రాంతమైన 'సార్ని' ప్రాంతంలో జరుగుతున్న క్రైస్తవ ప్రార్థనా కూటంపై ముసుగులు ధరించిన కొందరు క్రైస్తవ వ్యతిరేక తీవ్రవాదులు దాడిచేశారు.

వివరాలు పరిశీలిస్తే 'సార్ని' ప్రాంతంలోని సాలియ గ్రామంలో రాత్రి 8:30 నిమిషాల సమయంలో సుమారు 8 నుండి 9 మంది దుండగులు ప్రార్థనా కూటంపై దాడిచేసి క్రైస్తవులను దూషిస్తూ దాడిచేశారు. అక్కడున్న వాహనాలను ధ్వంసంచేసి పరారయ్యారని సబ్ డివిజినల్ పోలీస్ ఆఫీసర్ అభిషేక్ రాజన్ తెలిపారు.

ఈ దాడిలో ఒక స్త్రీతో సహా ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సుమారు 400 మంది ఉన్న ప్రార్థనా కూటాన్ని దుండగులు కర్రలు, ట్యూబ్‌లైట్లతో దాడిచేయగా హఠాత్పరిమాణానికి భీతిల్లిన ప్రజలు చెల్లాచెదరయ్యారు.

ఈ ఘటనకు దగ్గరలో - అమిత్ గిల్బర్ట్(20) అనే వ్యక్తి 300 మీటర్ల లోతైన బావిలో పడి మరణించి ఉండటం గుర్తించారు. అయితే అమిత్ తల్లిదండ్రులు తమ కుమారున్ని 17వ తేదీనే క్రైస్తవ వ్యతిరేక శక్తులు చంపి బావిలో పడవేశారని అనుమానం వ్యక్తం చేస్తున్నామని తెలియజేశారు.

# ఇరాన్‌లో క్రైస్తవుల అరెస్ట్

ఏప్రిల్ 11, ఇరాన్ :- ఇరాన్ సమాచార వ్యవస్థకు చెందిన కొందరు అధికారులు ఇస్ఫా ఫార్సి క్రిస్టియన్ న్యూస్ కు చెందిన 19 సంవత్సరాల డానియేల్ షహ్రి అనె వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు తెలియవచ్చింది.

కొందరు రహస్య అధికారులు ఉత్తరం అందిచడానికి వచ్చిన వారి వలె డానియేల్ ఇంటికి వెళ్ళారు. డానియేల్ సహోదరి తలుపులు తెరవడంతో లోనికి ప్రవేశించిన అధికారులు అతని కంప్యూటర్ , కొన్ని సి.డి లు స్వాధీనం చేసుకొన్నారు. అయితె ఆ సమయంలో డానియేల్ ఇంటిలో లేకపోవడంతో అతనిని పిలిపించ వలసినదిగా వత్తిడి తెచ్చారు. ఇంటికి వచ్చిన అతనిని వారు అరెస్ట్ చేసి రహస్య ప్రదేశంలో విచారణ కొరకు తీసుకెళ్ళారు.

3రోజుల తరువాత అతను ఎక్కడున్నది వివరించారు. అతనిని ఇస్లాం మతవిశ్వాసానికి వ్యతిరేకంగా ముద్రణ సాగించాడని అతనిపై కేసు నమోదు చేసి దస్తగార్డ్ జైలులో పెట్టినట్లు తెలియవచ్చింది.

మరొక ఘటనలో 14 వ తేదీన పాస్టర్ బహ్నామ్ ఇరాని అనే పాస్టర్‌ను కూడ అధికారులు అరెస్ట్ చేసినట్లు తెలియవచ్చింది.

# మే 23 – జాతీయ ప్రార్థనా దినం

ఏప్రిల్ 14, గుంటూరు :- నేషనల్ ప్రేయర్ చర్చ్ ట్రాన్స్‌ఫర్‌మేషన్ ఇనీషియేటివ్ అనే ప్రార్థనా వీరుల శిబిరం 14- 16 వరకు గుంటూరులో జరిగింది. భారతదేశం నలుమూలలనుండి వేలాది మంది ప్రార్థనా వీరులు ఇందులో పాల్గొని దేశ రక్షణ, మౌలిక విషయాల కొరకై ప్రార్థనలు చేశారు.

సుమారు 10 రాష్ట్రాల నుండి వేలాది మంది స్వచ్ఛందంగా ఇందులో పాల్గొన్నారు. క్రైస్తవులందరు ఏకమనస్సుతో ఐక్యతతో తమ తమ ప్రాంతములలో సంఘ భేదాలు లేకుండా మే 23 ఆదివారం నాడు తమ ప్రాంత రక్షణ కొరకై ప్రార్థించ వలసిందిగా జాతీయ నాయకులు పిలుపునిచ్చారు.

# North East West South వార్తలు

## మధ్యప్రదేశ్‌లో క్రైస్తవులపై దాడి

ఏప్రిల్ 15 ,మధ్యప్రదేశ్ :- మధ్యప్రదేశ్‌లోని బాలఘాట్ ప్రాంతంలో జరుగుచున్న క్రైస్తవ ప్రార్థన కూటాలపై భజరంగ్‌దళ్, బిజెపి కార్యకర్తలు వరుసగా రెండు రోజులు దాడిచేయడంతో ఆ ప్రాంతమంతా ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి.

బాలఘాట్ ప్రాంతంలోని స్థానిక అధికారులు మరియు పోలీస్ వారి అనుమతితో పాస్టర్ రామ్‌బాబు బాలఘాట్ స్టేడియంలో 3రోజుల క్రైస్తవ కూడికలు ఏర్పాటుచేసుకున్నాడు.

ఏప్రిల్ 15 ఆఖరిరోజు కూడిక సమయంలో సాయంత్రం 5 గం.ల ప్రాంతంలో కూడికలకు హాజరవుతున్న వారిపై భజరంగ్‌దళ్ కార్యకర్తలు రాళ్ళు విసిరారు. మరికొందరు దాడిచేశారు. పారిపోతున్న ముగ్గురుని బిజెపి కార్యకర్తలు పట్టుకొని బిజెపి ఆఫీస్‌లో బంధించి వారిపై దాడిచేశారు.

తరువాత ప్రార్థన కూటంపై దాడిచేసి వాహనాలను నాశనం చేశారు. పోలీసులపై కూడా మత తీవ్రవాదులు దాడిచేశారు. తేరుకున్న పోలీసులు లాఠీలకు పనిచెప్పారు.

గుర్తుతెలియని వ్యక్తులు రెండు పెట్రోల్ బాంబులను మీటింగ్‌పైకి విసిరారు. అయితే ఎవరు గాయపడలేదు.

## ఛత్తీస్‌ఘడ్‌లో క్రైస్తవులపై దాడి

ఏప్రిల్ 15,ఛత్తీస్‌ఘడ్: రాష్ట్రంలోని బిలాయ్ సెక్టర్-2 ప్రాంతంలో పాస్టర్ షాలునైనన్ ఆధ్వర్యంలో కొంతమంది యౌవనులు కరపత్రికలు పంచుతుండగా సుమారు 40మంది భజరంగ్‌దళ్ మరియు ధర్మసేన కార్యకర్తలు దాడిచేశారు.

ఈ దాడిలో యౌవనస్థులలో పాటు పాస్టర్ నైనన్ గాయపడ్డారు. తమపై జరిగిన దాడి గురించి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్ళిన క్రైస్తవులకు చేదు అనుభవం పోలీసుల నుండి ఎదురైంది.

బలవంతపు మతమార్పిడులు చేస్తున్నారని ఈ బృందంపై కేసు నమోదైనట్లు పోలీసులు ఫిర్యాదు చేయడానికి వచ్చినవారిపై ఛత్తీస్‌ఘడ్ ఫ్రీడమ్ ఆఫ్ రెలిజియన్ యాక్ట్ క్రింద నాన్ బెయిలబుల్ కేసులు సెక్షన్ 294, 323, 341 మరియు 334 క్రింద నమోదు చేశారు. 22.04.10న వారిలో నలుగురికి బెయిల్ మంజూరైనట్లు తెలియవచ్చింది.